# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 90 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 27-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




మా కుమార్తె కేసులో న్యాయం చేయండి



కశ్మీర్‌లో అల్లర్లు సృష్టించేందుకు లష్కరే సరికొత్త వ్యూహం!

## ఏమిటీ 'అబ్రహాం అకార్డ్స్ ఇరకాటంలో పాకిస్థాన్!

- అబ్రహాం ఒప్పందాల్లో చేరాలన్న ట్రంప్ పిలుపును తిరస్కరించిన పాకిస్థాన్
- ఇజ్రాయెల్‌తో సంబంధాలు తమ సిద్ధాంతాలకు విరుద్ధమని స్పష్టీకరణ
- పాలస్తీనా ఏర్పాటే తమ విధానమని మరోసారి తేల్చిచెప్పిన పాక్
- నమ్మలేని వాళ్లతో ఎలా మాట్లాడతామని ప్రశ్నించిన రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే అబ్రహాం ఒప్పందాల్లో (అబ్రహాం అకార్డ్స్) చేరాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపును పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదన తమకు ఆమోదయోగ్యం కాదని, - మిగతా 2 లో

## తాజ్‌మహల్ చరిత్ర సాక్షిగా అమెరికాపై ఇరాన్ సెటైర్లు..!

- మార్కో రూబియో తాజ్‌మహల్ సందర్శనపై ఇరాన్ విమర్శలు
- రూబియోకు చరిత్ర, ఆర్కిటెక్చర్ తెలియదంటూ సెటైర్లు.
- ముంతాజ్ మహల్ మూలాలను గుర్తుచేసిన ఇరాన్
- తాజ్ నిర్మాణ శైలిపై పర్షియన్ సంస్కృతి ప్రభావం



భారత పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆగ్రాలోని తాజ్‌మహల్ సందర్శన ఇప్పుడు దౌత్య వివాదానికి దారితీసింది. తాజ్‌మహల్ వద్ద తన భార్య జీనెట్ రూబియోతో కలిసి ఆయన దిగిన - మిగతా 2 లో

## మోదీపై శివరాజ్ సింగ్ చౌహాన్ పుస్తకం

ఢిల్లీలో ఆవిష్కరణకు హాజరైన మంత్రి లోకేష్



- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పుస్తకావిష్కరణ కార్యక్రమం
- ప్రధాని మోదీతో తన అనుభవాలపై 'అప్నాపన్' పేరుతో రచన
- ఢిల్లీలో జరిగిన ఈ వేడుకకు హాజరైన ఏపీ మంత్రి నారా లోకేష్
- మాజీ ప్రధాని దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణ

కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన - మిగతా 2 లో

## రాజమండ్రిలో పవన్ కల్యాణ్‌ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు



- రాజమండ్రిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో టాలీవుడ్ నిర్మాతల సమావేశం
- సింగిల్ స్క్రీన్ థియేటర్ల సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లిన నిర్మాతలు
- విద్యుత్ ఛార్జీల రాయితీ, కొత్త ఫిలిం పాలసీ తీసుకురావాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన పవన్.. మంత్రి కందుల దుర్గేష్‌కు తక్షణ ఆదేశాలు!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మంగళవారం రాజమండ్రిలో పలువురు ప్రముఖ టాలీవుడ్ నిర్మాతలు కలిశారు. పర్యటనలో భాగంగా నగరంలోని షెల్టన్ - మిగతా 2 లో

# ఆక్వా రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు

- వ్యవసాయం, అనుబంధ రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఆక్వా రైతులకు భారీ ఊరట
- కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ
- అధికారులకు కీలక ఆదేశాలు



2లో

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లూ ఎకానమీ

# పంచాయతీ సిబ్బందికి తీపి

- రాష్ట్రంలోని 50 వేల మంది పంచాయతీ సిబ్బందికి ఒకటో తారీఖునే జీతాలు
- జీతాల కోసం ప్రతినెలా రూ. 50 కోట్ల ప్రత్యేక నిధుల విడుదల
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పిస్తూ కీలక నిర్ణయం
- పోస్టల్ విధానం రద్దు.. ఇకపై పెన్షన్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ
- అర్హులైన వారికి కొత్త పెన్షన్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత




2లో

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు

## తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత

రేవంత్ సర్కారుపై ఫిర్యాదు



- భూసేకరణ బాధితుల సమస్యలపై గవర్నర్‌ను కలిసిన కవిత
- ఖమ్మం, పరిగి, ఆర్ఆర్ఆర్ బాధితుల సమస్యలను వివరించిన కవిత
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- బాధితులకు న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరిక

రాష్ట్ర ప్రభుత్వ భూసేకరణ కారణంగా నిరాశ్రయులైన బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ - మిగతా 2 లో

## డ్రైవర్‌పై వేటు వెనక్కి



విధుల్లో కొనసాగించాలని మంత్రి పొన్నం ఆదేశం

- డ్రైవర్ అశోక్‌ను తొలగించాలన్న నిర్ణయాన్ని మార్చుకోవాలని మంత్రి పొన్నం సూచన
- రైతుల పక్షాన మాట్లాడటాన్ని స్వాగతిస్తున్నామన్న రవాణా శాఖ మంత్రి
- పెట్రోల్ ధరలపై నిరసన కన్నా, ధాన్యం కొనాలని కాంగ్రెస్ నేతలకు డ్రైవర్ సలహా
- డ్రైవర్‌ను తొలగించడంపై బీఆర్ఎస్, ఇతర విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు

## జర్మనీ దేశస్తుడికి మన 'పద్మశ్రీ' ఇచ్చారు



- భారతీయ సంగీతంపై కృషికి జర్మన్ పండితుడికి పద్మశ్రీ అవార్డు
- డాక్టర్ లార్స్-క్రిస్టియన్ కోచ్‌ను సత్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- భారత శాస్త్రీయ సంగీతం, రవీంద్ర సంగీతంపై దశాబ్దాల పరిశోధన
- భారతీయ సంగీత సంపద పరిరక్షణకు చేసిన సేవలకు అరుదైన గుర్తింపు

భారతీయ సంగీత సంపదపై దశాబ్దాలుగా పరిశోధన చేస్తూ, దాని పరిరక్షణకు విశేష కృషి - మిగతా 2 లో

# మోదీ సర్కార్‌కు 12 ఏళ్లు 'విజయాల' ప్రచారానికి బీజేపీ భారీ ప్రణాళిక


- కేంద్రంలో మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంకు 12 ఏళ్లు పూర్తి
- దేశవ్యాప్తంగా '22 విజయాలు' ప్రచారం చేసేందుకు బీజేపీ ప్రణాళిక
- ఇది సుపరిపాలన, అభివృద్ధి ప్రస్థానంగా అభివర్ణించిన కమలదళం
- 'విధానాల పక్షవాతం' నుంచి దేశం బయటపడిందని కేంద్ర మంత్రుల వ్యాఖ్య
- వికసిత భారత్ లక్ష్యానికి ఈ 12 ఏళ్ల పాలనే పునాది అని స్పష్టీకరణ



2లో

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిన్నటితో 12 సంవత్సరాలు పూర్తయింది. ఈ దశాబ్ద కాలానికి పైబడిన ప్రస్థానాన్ని సుపరిపాలన, అభివృద్ధి, జాతీయ పరివర్తనకు

## ప్రపంచానికే అన్నదాతలు ఈ దేశాలు భారత్ స్థానం ఎంతంటే...!



- ప్రపంచ ఆహార ఎగుమతుల్లో అమెరికా, బ్రెజిల్, కెనడా ఆధిపత్యం
- మొత్తం ఆహార ఎగుమతుల్లో సగం వాటా కేవలం 10 దేశాలదే
- ప్రపంచంలో 8వ అతిపెద్ద ఆహార ఎగుమతిదారుగా నిలిచిన భారత్
- భారీగా ఉత్పత్తి చేసినా, దేశీయ అవసరాలకే చైనా ప్రాధాన్యం
- పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ ఆహార ఎగుమతులకు పెరుగుతున్న ప్రాధాన్యం

ప్రపంచ దేశాలకు ఆహారాన్ని అందిస్తున్న వ్యవసాయ ఎగుమతిదారుల జాబితాలో అమెరికా,- మిగతా 2 లో

# ఆక్వా రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి - దిశగా అడుగులు వేస్తూ ఆక్వా రైతులకు భారీ ఊరట కల్పించారు. కొత్త ఆక్వా కనెక్షన్లకు కూడా విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం యూనిట్‌కు రూ.1.50 చొప్పున ఇస్తున్న విద్యుత్ సబ్సిడీని కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 12,680 ఆక్వా కనెక్షన్లకు కూడా వర్తింపజేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే 50 వేల కనెక్షన్లకు ప్రభుత్వం ఏటా రూ.1,100 కోట్ల సబ్సిడీ భరిస్తోందని, తాజా నిర్ణయంతో మరో రూ.188 కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. రాష్ట్రంలో ఆక్వా సాగవుతున్న 4 లక్షల ఎకరాలనూ ఆక్వా జోన్ పరిధిలోకి తేవాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఆక్వా రంగాన్ని 'బ్లూ ఎకానమీ'గా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. నాణ్యత ధృవీకరణ, ట్రేసబిలిటీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. సముద్ర తీర ప్రాంత మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు రూ.240 కోట్ల వ్యయంతో 200 అత్యాధునిక మెకనైజ్డ్ బోట్లను కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి స్థానిక మత్స్యకారుల ఆదాయం పెంచాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 90 నియోజకవర్గాల్లో ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసి, 'డిజి రైతు బజార్' యాప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మోదీపై శివరాజ్ సింగ్ చౌహాన్ పుస్తకం







మొదటిపేజీ తరువాయి - పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత అనుబంధం, అనుభవాల గురించి వివరిస్తూ చౌహాన్ 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్సెస్ విత్ నరేంద్ర మోదీ' పేరుతో ఈ పుస్తకాన్ని రాశారు. ఢిల్లీలోని పూసాలో ఉన్న ఐకార్ క్యాంపస్‌లో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఏపీ మంత్రి నారా లోకేష్ పాల్గొని పలువురు జాతీయ స్థాయి నేతలను కలిశారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ సీనియర్ నేతలు, సాహితీవేత్తలు హాజరయ్యారు. ప్రధాని మోదీ నాయకత్వ లక్షణాలు, ఆయన వ్యక్తిత్వం, ప్రజలతో మమేకమయ్యే తీరును ఈ పుస్తకం చక్కగా వివరిస్తుందని వక్తలు ప్రశంసించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన టీడీపీ తరపున లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# డ్రైవర్‌పై వేటు వెనక్కి

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెరదించారు. డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యను వెనక్కి తీసుకోవాలని, అతడిని విధుల్లో కొనసాగించాలని యాజమాన్యానికి సూచించినట్టు ఆయన మంగళవారం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "డ్రైవర్ అశోక్ ఆర్టీసీ ఉద్యోగి కాదు, కేవలం అద్దె బస్సు డ్రైవర్ మాత్రమే. అయినప్పటికీ, అతను రైతుల పక్షాన మాట్లాడాడు. దానిని మేము స్వాగతిస్తున్నాం. అందుకే అతడిని ఉద్యోగం నుంచి తొలగించవద్దని బస్సు యాజమాన్యానికి సూచించాం" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటోందని, ఈ విషయాన్ని విపక్షాలు రాజకీయం చేయవద్దని హితవు పలికారు.

**అసలేం జరిగిందంటే..**

సోమవారం జగిత్యాల నుంచి ధర్మపురికి బస్సు నడుపుతున్న సమయంలో, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ చేపట్టిన ధర్నాపై డ్రైవర్ అశోక్ స్పందించారు. నిరసనల కన్నా రైతుల నుంచి మొక్కజొన్న, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించినట్టు తెలిసింది. ఈ వ్యాఖ్యలపై స్థానిక కాంగ్రెస్ నేత ఒకరు ఫిర్యాదు చేయడంతో, డ్రైవర్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించాలని బస్సు యజమానికి జగిత్యాల డిపో మేనేజర్ లేఖ రాశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, కవిత తీవ్రంగా స్పందించారు. ప్రశ్నించిన వారి ఉద్యోగాలు తీసేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి.. ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కలిసి అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.ద

# తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత



మొదటిపేజీ తరువాయి - రక్షణ సమితి (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కె. కవిత గవర్నర్‌ను కోరారు. మంగళవారం ఆమె ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, పలువురు బాధితులతో కలిసి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కూల్చివేతకు గురైన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ కోసం జారీ చేసిన భూసేకరణ నోటీసును రద్దు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు. అలాగే, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్) అలైన్‌మెంట్ మార్పు, ఇతర భూసేకరణ సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళల ఇళ్లను కూల్చివేస్తున్నారని, రేవంత్ రెడ్డి ఒక నిర్దయుడైన ముఖ్యమంత్రి అని, కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన అందిస్తోందని ఆమె విమర్శించారు. వంద రూపాయల చీరలు పంచి బాధితులను లక్షాధికారులను చేశానని సీఎం అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. తమ పోరాటాల ఫలితంగా వెలుగుమట్ల బాధితులకు అదే స్థలంలో భూమి కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించిందని, పరిగి, ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణ ప్రక్రియలను నిలిపివేసిందని కవిత తెలిపారు. ఇవి పాక్షిక విజయాలని, సంపూర్ణ న్యాయం కోసం కేంద్రం ప్రమేయం అవసరమని, అందుకే గవర్నర్‌ను కలిశామన్నారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారని, అన్ని అంశాలపై నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో మరోసారి ఉద్యమబాట పడతామని ఆమె హెచ్చరించారు.

# రాజమండ్రిలో పవన్ కల్యాణ్‌ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు



మొదటిపేజీ తరువాయి - హోటల్‌లో బస చేసిన పవన్‌తో వారు సమావేశమై సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ, షైన్ స్క్రీన్స్ నిర్మాత సాహు గారపాటి, కిలారి సతీష్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని నిర్మాతలు పవన్ కల్యాణ్‌కు వివరించారు. థియేటర్ యాజమానులు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలకు మధ్య ఆదాయ పంపకాల (రెవెన్యూ షేరింగ్) విషయంలో నెలకొన్న వివాదాలతో పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు. అధిక విద్యుత్ ఛార్జీలు, నిర్వహణ వ్యయంతో చాలా థియేటర్లు మూసివేత అంచున ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జోక్యం చేసుకుని, పరిశ్రమకు అండగా నిలవాలని నిర్మాతలు కోరారు. సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ కోసం ప్రత్యేకంగా ఒక నూతన ఫిలిం పాలసీని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. థియేటర్లకు విద్యుత్ బిల్లులపై రాయితీలు కల్పించాలని కోరారు. నిర్మాతలు



చెప్పిన సమస్యలను సానుకూలంగా విన్న పవన్ కల్యాణ్, తెలుగు సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఆయన, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ రాయితీలపై వచ్చిన ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పవన్ సానుకూల స్పందనతో త్వరలోనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని టాలీవుడ్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన రేవంత్ సర్కారు

మొదటిపేజీ తరువాయి - చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు సమయానికి జీతాలు అందినట్లే, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికీ వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం జరగకుండా, ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.50 కోట్లను ప్రత్యేకంగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కేవలం పంచాయతీ సిబ్బందికే కాకుండా, ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ నెల మొదటి రోజే జీతాలు అందేలా చూడాలని తేల్చిచెప్పారు. సిబ్బంది జీతాల చెల్లింపులో ఒక్కరోజు ఆలస్యమైనా సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో జమ చేయాలన్న నిబంధనను రద్దు చేయాలని ఆదేశించారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 70(3)కి సవరణలు చేసి, పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీకి బదులుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛను పునరుద్ధరించడానికి దోహదపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పెన్షన్ల పంపిణీ విధానంలోనూ మార్పులు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పెన్షన్లను ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అనర్హులను ఏరివేయడం సులభమవుతుందని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సామాజిక-ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) డేటాను ఉపయోగించి పెన్షన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచానికే అన్నదాతలు ఈ దేశాలు భారత్ స్థానం ఎంతంటే...!

మొదటిపేజీ తరువాయి - బ్రెజిల్, చైనా అగ్రస్థానంలో నిలిచాయి. 2024 సంవత్సరానికి చెందిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) గణాంకాల ఆధారంగా రూపొందించిన ఈ ర్యాంకింగులలో భారత్ టాప్ 10లో చోటు దక్కించుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహార సరఫరా గొలుసు కొద్ది దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. వివరాల్లోకి వెళ్తే, 2024లో 181.3 బిలియన్ డాలర్ల ఎగుమతులతో అమెరికా మొదటి స్థానంలో నిలవగా, 144.4 బిలియన్ డాలర్లతో బ్రెజిల్ రెండో స్థానం, 74.8 బిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక 45.5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 3.8 లక్షల కోట్లు) విలువైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసిన భారత్, ఈ జాబితాలో 8వ స్థానంలో నిలిచింది. ప్రపంచ మొత్తం ఎగుమతుల్లో భారత్ వాటా 3 శాతంగా ఉంది. ప్రపంచ ఆహార ఎగుమతుల మార్కెట్ విలువ సుమారు 1.5 ట్రిలియన్ డాలర్లు కాగా, ఇందులో 80 శాతానికి పైగా వాటా కేవలం 30 దేశాలదే కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా, బ్రెజిల్, కెనడా, మెక్సికో దేశాలు కలిపి దాదాపు 30 శాతం వాటాను కలిగి ఉన్నాయి. పెరుగుతున్న రవాణా, ఎరువుల ఖర్చులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆహార ఎగుమతులు వ్యూహాత్మకంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భారీ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులను పండించే చైనా, అధికశాతం దేశీయ అవసరాలకే వినియోగించుకోవడం వల్ల ఎగుమతుల్లో వెనుకబడింది.

**టాప్ 15 ఆహార ఎగుమతి దేశాలు**

ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోని టాప్ 15 ఆహార ఎగుమతిదారుల జాబితా ఇక్కడ ఉంది.

1. అమెరికా: 181.3 బిలియన్ డాలర్లు (12.1% వాటా)
2. బ్రెజిల్: 144.4 బిలియన్ డాలర్లు (9.7% వాటా)
3. చైనా: 74.8 బిలియన్ డాలర్లు (5.0% వాటా)
4. కెనడా: 66.3 బిలియన్ డాలర్లు (4.4% వాటా)
5. మెక్సికో: 49.9 బిలియన్ డాలర్లు (3.3% వాటా)
6. ఇండోనేషియా: 49.7 బిలియన్ డాలర్లు (3.3% వాటా)
7. ఆస్ట్రేలియా: 45.8 బిలియన్ డాలర్లు (3.1% వాటా)
8. భారత్: 45.5 బిలియన్ డాలర్లు (3.0% వాటా)
9. థాయ్‌లాండ్: 41.8 బిలియన్ డాలర్లు (2.8% వాటా)
10. ఫ్రాన్స్: 38.7 బిలియన్ డాలర్లు (2.6% వాటా)
11. నెదర్లాండ్స్: 37.3 బిలియన్ డాలర్లు (2.5% వాటా)
12. అర్జెంటీనా: 34.8 బిలియన్ డాలర్లు (2.3% వాటా)
13. మలేషియా: 33.5 బిలియన్ డాలర్లు (2.2% వాటా)
14. టర్కియే: 31.4 బిలియన్ డాలర్లు (2.1% వాటా)
15. యునైటెడ్ కింగ్‌డమ్: 30.9బిలియన్ డాలర్లు (2.1% వాటా)

# తాజ్‌మహల్ చరిత్ర సాక్షిగా అమెరికాపై ఇరాన్ సెటైర్లు..!

మొదటిపేజీ తరువాయి - ఫొటోపై హైదరాబాద్‌లోని ఇరాన్ కాన్సులేట్ సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రూబియోకు చరిత్రపై, శిల్పకళపై అవగాహన లేదంటూ ఘాటుగా విమర్శించింది. **ఇరాన్ పోస్ట్‌లో ఏముంది?** మార్కో రూబియో తాజ్‌మహల్ ముందున్న బెంచ్‌పై కూర్చొని దిగిన ఫొటోను షేర్ చేసిన కొద్దిసేపటికే ఇరాన్ కాన్సులేట్ స్పందించింది. "మార్కో రూబియోకు గనక తాజ్ మహల్ చరిత్ర, దాని నిర్మాణ శైలి తెలిసి ఉంటే.. ఆయన అక్కడ నిలబడి ఫొటోలు దిగేవారు కాదు" అని పేర్కొంది. ఈ కట్టడం ఓ మొఘల్ చక్రవర్తి తన ఇరానియన్ భార్యపై ఉన్న ప్రేమతో, ఇరాన్ దేశానికి చెందిన అద్భుతమైన శిల్పుల నైపుణ్యంతో నిర్మించినదని గుర్తుచేసింది. అంతటితో ఆగకుండా ప్రస్తుత రాజకీయాలను కూడా ఇందులో ప్రస్తావించింది. ఓవైపు తాజ్ మహల్ లాంటి ప్రపంచ అద్భుతాలు ఇరాన్ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంటే.. మరోవైపు నేటి అమెరికా మాత్రం ఇరాన్ నాగరికతను తుడిచిపెట్టేస్తామంటూ బెదిరిస్తోందని, ఇతర సంస్కృతులను అవమానిస్తోందని ఇరాన్ కాన్సులేట్ ఆరోపణలు చేసింది. తాజ్‌మహల్‌కు ఇరాన్‌తో బంధం ఏంటి? మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన మూడో భార్య ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం 1632లో ఈ అద్భుత కట్టడాన్ని నిర్మించారు. చరిత్రకారుల ప్రకారం తాజ్‌మహల్ నిర్మాణంలో పర్షియన్ (ఇరాన్) సంస్కృతి, వారసత్వ ప్రభావం ఎక్కువగా ఉంది. ముంతాజ్ మహల్ (అసలు పేరు అర్జుమంద్ బాను బేగం) ఇరాన్‌కు చెందిన ఓ ప్రముఖ పర్షియన్ ఉన్నత కుటుంబానికి చెందిన మహిళ. ఆమె తాత మీర్జా ఘియాస్ బేగ్ టెహ్రాన్ నుంచి భారత్‌కు వలసవచ్చి అక్బర్ చక్రవర్తి కొలువులో చేరారు. ముంతాజ్ తల్లి కూడా ఇరాన్‌లోని ఖాజ్విన్ ప్రాంతానికి చెందిన ఉన్నత కుటుంబానికి చెందినవారే.

# మోదీ సర్కార్‌కు 12 ఏళ్లు 'విజయాల' ప్రచారానికి బీజేపీ భారీ ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి - చిరునామాగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభివర్ణించింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తమ ప్రభుత్వం సాధించిన '22 ముఖ్యమైన విజయాలను' ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కేంద్ర మంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, ఎంపీలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ 12 ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, ఆర్థిక సంస్కరణలు, డిజిటల్ పాలన, విదేశాంగ విధానంలో సాధించిన విజయాలు, సామాజిక రంగంలో చేపట్టిన కార్యక్రమాలను ఈ ప్రచారం ద్వారా ప్రజలకు వివరించనున్నారు. 'సంకల్పం నుంచి సాఫల్యం' యాత్రగా అభివర్ణించిన నితిన్ నబిన్ ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ 12 ఏళ్ల ప్రస్థానాన్ని 'సంకల్పం నుంచి సాఫల్యం వరకు' సాగిన యాత్రగా అభివర్ణించారు. "2014 మే 26న ప్రారంభమైన ఈ శకం కేవలం ప్రభుత్వ మార్పు కాదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం తిరిగి పొందిన ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక పునరుజ్జీవనానికి చారిత్రక ఘట్టం" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో పాటు అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వం పాలన సాగించిందని, సామాన్యుడి జీవితంలో మార్పు తెచ్చిందని అన్నారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం) రెండింటినీ సమతుల్యం చేశారని, ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడం ద్వారా దేశం ఇప్పుడు మరింత సురక్షితంగా ఉందని తెలిపారు. 2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణానికి ఈ 12 ఏళ్ల పాలనే బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. మోదీ ఒక నిజమైన 'ప్రధాన్-సేవక్': రాజ్‌నాథ్ సింగ్ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. 2014 మే 26న భారతదేశ అభివృద్ధి, నాగరిక ప్రస్థానంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైందని అన్నారు. "ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం నుంచి ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ పరివర్తన వరకు, మౌలిక సదుపాయాల నుంచి బలమైన జాతీయ భద్రత వరకు ప్రతి రంగంలోనూ దేశం అపూర్వమైన వేగంతో పురోగమించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశ వృద్ధి ఇప్పుడు మరింత విస్తృతమైనదిగా, సమ్మిళితమైనదిగా మారిందన్నారు. దశాబ్దాలుగా తెరమరుగైన కోట్లాది మంది ప్రజలు దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యారని, మోదీ ఒక నిజమైన 'ప్రధాన్-సేవక్' అని కొనియాడారు. మంత్రంతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కాలాన్ని భారతదేశ పునర్నిర్మాణానికి, ప్రజా సంక్షేమానికి ఒక 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. జన్ ధన్ ఖాతాల నుంచి ఆయుష్మాన్ భారత్ వరకు, పీఎం ఆవాస్ యోజన నుంచి డిజిటల్ ఇండియా వరకు ఎన్నో పథకాలతో ప్రధాని మోదీ అభివృద్ధి, సంక్షేమాలలో కొత్త అధ్యాయాన్ని లిఖించారని ప్రశంసించారు.

# జర్మనీ దేశస్తుడికి మన 'పద్మశ్రీ' ఇచ్చారు




మొదటిపేజీ తరువాయి - చేస్తున్న జర్మనీకి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసుడు డాక్టర్ లార్స్-క్రిస్టియన్ కోచ్‌ను భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కళల రంగంలో, ముఖ్యంగా భారతీయ సంగీతానికి ఆయన చేసిన సేవలకు ఈ గౌరవం దక్కింది. 1959లో జర్మనీలోని పీన్‌లో జన్మించిన డాక్టర్ కోచ్, భారతీయ శాస్త్రీయ సంగీతం, రవీంద్ర నాథ్ ఠాగూర్ సంగీతంపై లోతైన అధ్యయనం చేశారు. సంగీతంలోని 'రస సిద్ధాంతం' వంటి తాత్విక అంశాలపై ఆయన చేసిన పరిశోధనలకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. భారతీయ సంగీత సంప్రదాయాలను పరిరక్షించే క్రమంలో, కోల్‌కతాకు చెందిన ప్రఖ్యాత 'కన్హయ్యా లాల్ అండ్ బ్రదర్' వర్క్‌షాప్ వంటి వాయిద్య తయారీ కేంద్రాల వారసత్వాన్ని ఆయన డాక్యుమెంట్ చేశారు. రవిశంకర్, విలాయత్ ఖాన్ వంటి దిగ్గజాలకు వాయిద్యాలు అందించిన ఈ వర్క్‌షాప్‌ల ప్రాముఖ్యతను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రస్తుతం బెర్లిన్‌లోని హంబోల్ట్ ఫోరమ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కోచ్, కొలోన్ విశ్వవిద్యాలయం, బెర్లిన్ యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్‌లో ప్రొఫెసర్‌గా కూడా సేవలందించారు. రవీంద్ర సంగీతంపై 'మై హార్ట్ సింగ్స్' వంటి పలు గ్రంథాలను రచించారు. భారత-జర్మన్ సాంస్కృతిక సంబంధాలకు చేసిన సేవలకు గాను 2025లో ఆయన మెర్క్-ఠాగూర్ అవార్డును కూడా అందుకున్నారు. భారత సంస్కృతికి విదేశీయులు చేసిన సేవలను గుర్తించే క్రమంలోనే డాక్టర్ కోచ్‌కు ఈ పద్మ పురస్కారం లభించడం గమనార్హం.

# ఏమిటీ 'అబ్రహాం అకార్డ్స్'.. ఇరకాటంలో పాకిస్థాన్!



మొదటిపేజీ తరువాయి - అది తమ దేశ మౌలిక సిద్ధాంతాలకు విరుద్ధమని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చిచెప్పారు. ఒక స్థానిక టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 1967కి ముందున్న సరిహద్దులతో, తూర్పు జెరూసలేం రాజధానిగా పాలస్తీనా దేశం ఏర్పడే వరకు ఇజ్రాయెల్‌ను గుర్తించే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు. "ఒక్క రోజు కూడా మాట మీద నిలబడలేని వ్యక్తులతో మీరు ఎలా కూర్చుంటారు?" అని ఆయన ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చల్లో భాగమైన సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు అబ్రహాం ఒప్పందాల్లో చేరాలని ఇటీవల ట్రంప్ పిలుపునిచ్చారు. ఇప్పటికే యూఏఈ, బహ్రెయిన్ వంటి దేశాలు ఈ ఒప్పందాల్లో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా ప్రతిపాదనకు పాక్ నుంచి గట్టి వ్యతిరేకత వ్యక్తమైంది. ట్రంప్ ప్రతిపాదన పాకిస్థాన్‌ను ఇరకాటంలో పడేసింది. ఏళ్లుగా దెబ్బతిన్న అమెరికాతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని ఇస్లామాబాద్ భావిస్తున్నప్పటికీ, ఇజ్రాయెల్ విషయంలో తమ వైఖరిని మార్చుకోవడం అసాధ్యమని స్పష్టం చేస్తోంది. పాకిస్థాన్ దేశంలో పాలస్తీనాకు బలమైన ప్రజా మద్దతు ఉండటమే దీనికి కారణం. 78 ఏళ్ల పాక్ చరిత్రలో ఇజ్రాయెల్‌ను ఎన్నడూ గుర్తించలేదు. ఆ దేశ పాస్‌పోర్టులపై కూడా 'ఈ పాస్‌పోర్ట్ ఇజ్రాయెల్ మినహా అన్ని దేశాలకు చెల్లుతుంది' అని స్పష్టంగా ఉంటుంది. ప్రస్తుతానికి, అమెరికా ఒత్తిడి కంటే తమ సంప్రదాయ వైఖరికే పాకిస్థాన్ కట్టుబడి ఉందని ఆసిఫ్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

## కాకినాడ జిల్లాలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభం





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మే 26 (అఖండ భూమి న్యూస్):** నగర సుందరీకరణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు మరియు కాకినాడ కార్పొరేషన్ పరిధిలో పరిసరాల పరిశు భ్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావులతో కలిసి శనివారం ఉదయం స్థానిక గాంధీనగర్ పార్క్ లో ప్రారంభించారు.

## అవగాహన సదస్సులో మురళీకృష్ణంరాజు కీలక సూచనలు

ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా పనిచేయాలని బూత్ స్థాయి నేతలకు పిలుపు




**ప్రత్తిపాడు, మే 26 (అఖండ భూమి న్యూస్):** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గంలో మంగళవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పీసీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిన్నమిల్లి వెంకటరాయుడు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ స్థాయి కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్‌రాజు, నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరు ఉమాబాల, జిల్లా టాస్క్ ఫోర్స్ హెడ్ యనమల నాగార్జున యాదవ్, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు డీవీడీ ప్రసాద్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి సుబ్బారావు, జిల్లా ఎస్ఐఆర్ కార్యక్రమ పరిశీలకులు కామన నాగేశ్వరరావు, పడాల కిషోర్‌రెడ్డి, బూత్ లెవల్ ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 90 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ


మండల వ్యవసాయ అధికారి "శివరాం ప్రసాద్ "



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 26 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ రైతాంగానికి 90 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందజేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలో చీడి పాలెం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి 50 క్వింటాళ్ల జనుము, 20 క్వింటాళ్లు పిల్లి పెసర పది క్వింటాళు జీలుగు విత్తనాలు మంజూరు అయ్యాయి అన్నారు. మండలంలో ఉన్న 17 రైతు సేవ కేంద్రాల్లో ఈ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు జనుము 10 కేజీలు 1540 కాగా సబ్సిడీ 1386 పోగ రైతు వాటా 154 రూపాయలు చెల్లించాలన్నారు సేంద్రియ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ సహాయ అధికారి ఉద్యమ సహాయ అధికారి ని సంప్రదించి పట్టా జిరాక్స్ ఆధార్ జిరాక్స్ ఇచ్చి డి కృషి లో ఆన్లైన్ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని మండల వ్యవసాయ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## జలధార - జలహారతి పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మే 26 (అఖండ భూమి న్యూస్):** జలధార - జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. డ్వామా, ఇరిగేషన్ అధికారులతో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా జలధార జలహారతి కింద గుర్తించిన పనులు, గ్రౌండింగ్, పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి,6గురు పేకాటరాయుళ్ళు అరెస్టు,రూ.3750/లు నగదు స్వాధీనం

-ఎస్సై జి.నరేష్.



**ఆలమూరు, మే 26 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్సై జి. నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.3750/లు నగదును స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడికి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు అక్రమంగా పేకాట ఆడుతున్నారనే సమాచారం అందడంతో ఎస్సై జి. నరేష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఘటన స్థలంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకుని, వారి వద్ద ఉన్న నగదు మరియు పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై 9(1) ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై జి. నరేష్ హెచ్చరించారు.

# కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులు వ్యాయామం పై అవగాహన.. హాజరైన సిడిపిఓ పూర్ణిమ

కిర్లంపూడి, మే 26, 2026, మంగళవారం:

**ప్రతినిధి శ్రీనివాస్ మే 26 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం గోనేడ గ్రామ సచివాలయం పరిధిలో కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈరోజు అంశం వ్యాయామం. సూపర్ వైజర్ కరీమున్నిషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీడీపీఓ పూర్ణిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ కిషోర దశ జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ అని తెలిపారు. ఈ వయసులో శరీరంలో, మనసులో అనేక మార్పులు జరుగుతాయని, అందుకే సరైన ఆహారం, మంచి అలవాట్లు, శారీరక వ్యాయామం చాలా అవసరమని చెప్పారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు, టీవీలు, చదువుల ఒత్తిడి కారణంగా పిల్లలు ఎక్కువ సమయం ఒకేచోట కూర్చుంటున్నారని, దీనివల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయిస్తే శరీరం దృఢంగా, మనసు ఉల్లాసంగా ఉంటుందని సూచించారు.



**వ్యాయామం వల్ల కలిగే ప్రయోజనాలు**

- రక్త ప్రసరణ మెరుగు పడుతుంది
- ఎముకలు, కండరాలు బలపడతాయి
- ఆత్మ విశ్వాసం పెరుగుతుంది
- చదువుపై ఏకాగ్రత పెరుగుతుంది

కిషోరి బాలికలు యోగా, నడక, క్రీడలు వంటి వ్యాయామాలను ప్రతిరోజూ అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన బాలికలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని తెలిపారు.



అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం కిషోరి బాలికల ఆరోగ్యం, పోషణ, విద్య, అవగాహన కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ప్రతి బాలిక ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి మంగళవారం, శుక్రవారం సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూర్ణిమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కరీమున్నిషా, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, విఒఎ, ఆశా, అంగన్వాడీ ఆయలు, బాలబాలికలు పాల్గొన్నారు.

# లోకేశ్ ఎదుగుదలతో తన రాజకీయ జీవితం ముగుస్తుందన్నదే జగన్ భయం : ప్రత్తిపాటి

చంద్రబాబు, లోకేశ్ లు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తే, యువత తన దుష్ప్రచారం నమ్మరన్న కడుపుమంటతోనే జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నాడు

ఏటా జాబ్ క్యాలెండర్ అని నమ్మించి, యువత జీవితాల్ని మత్తుకు బలిచేశాడు

మెగా డీఎస్సీ నిర్వహణను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేశాడు

జగన్ కుట్రలు..న్యాయపరమైన అడ్డంకులు అధిగమించి లోకేశ్ 15వేలకు పైగా కుటుంబాల్లో వెలుగులు నింపాడు

నిరుద్యోగులకు ఉద్యోగ నియామకపత్రాలిచ్చి, వారి జీవితాలను చక్కదిద్దాడు.

చంద్రబాబు, లోకేశ్ ల కష్టంపై, ప్రజల్లో పెరిగిన పాజిటివ్ నెస్ పై నెగటివ్ ప్రచారంతో లబ్ధిపొందాలన్నదే జగన్ తాపత్రయం

తొలిసారి దేశంలో ఎక్కడా జరగని విధంగా హైబ్రిడ్ మోడ్ లో టీడీపీ మహానాడు

దేశ ఆర్థిక పరిరక్షణ కోసమే వినూత్న తరహాలో పసుప పండగ నిర్వహణ

ఎల్ఈడీ స్క్రీన్స్, డిజిటల్ అటెండెన్స్, ప్రత్యేక ఏర్పాట్లతో ఈ మహానాడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కనుంది

రూ. లక్ష సభ్యత్వాల్లో చిలకలూరిపేట రాష్ట్రంలోనే మూడోస్థానంలో నిలిచింది

నియోజకవర్గంలో 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణా ఏర్పాట్లు

29న నిర్వహించే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 26 (అఖండ భూమి న్యూస్):** తన అంచనాలకు అందనివిధంగా రాష్ట్రంలో, జాతీయరాజకీయాల్లో లోకేశ్ ఎదుగుతున్న తీరుతో జగన్ లో భయం మొదలైందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తన పనితీరు, సమర్థతతో టీడీపీ యువనేత అటు ప్రజల్లో, ఇటు ప్రభుత్వంలో ఇప్పటికే మంచి పట్టు సాధించి, తన రాజకీయ జీవితానికి ముగింపు పలికే స్థాయికి చేరాడన్న ఈర్ష్యతోనే జగన్, లోకేశ్ ను లక్ష్యంగా చేసుకొని నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. లోకేశ్, చంద్రబాబులపై జగన్ విషప్రచారం.. మహానాడు నిర్వహణ.. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సహా పలు అంశాలపై ఆయన స్పందించారు. ఐదేళ్ల అధికారంలో ఉండి జగన్ చేయలేని దాన్ని, లోకేశ్ నెలల వ్యవధిలో సాకారంచేసి 15వేలకు పైగా నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాడని ప్రత్తిపాటి చెప్పారు. తాను సృష్టించిన అడ్డంకులు, కోర్టుల్లో వేసిన 200కు పైగా కేసుల్ని దాటుకొని మరీ లోకేశ్ మెగా డీఎస్సీని అమలుచేశాడన్న ఉక్రోషంతోనే జగన్ నిరాధార ఆరోపణలకు తెగబడ్డాడన్నారు. ఇదే విధంగా చంద్రబాబు, లోకేశ్ లు ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీచేసి, 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేరిస్తే యువత దృష్టిలో తాను ఎప్పటికీ శత్రువుగానే మిగిలిపోతాన్న భయమే జగన్ తో దుష్ప్రచారం చేయిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. తాను యువత జీవితాలను మత్తులో ముంచితే, లోకేశ్ వారిని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతునాడన్నారు. విషప్రచారంతో ప్రజల్ని నమ్మించాలన్న లక్షణం జగన్ రక్తంలోనే ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయాల్లో వేగంగా ఎదుగుతున్న లోకేశ్ కు చెక్ పెట్టాలన్న దురాలోచనతో పాటు, చంద్రబాబు, లోకేశ్ ల కష్టంపై, ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న పాజిటివ్ నెస్ పై నెగటివ్ ప్రచారంతో లబ్ధిపొందాలన్నదే జగన్ తాపత్రయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. జగన్ ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడటమే గాక, సూపర్ -6 అమలులోనూ చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారన్నారు. యువనేత లోకేశ్ పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచే దిశగా కసరత్తు చేస్తున్నారని, దానిలో భాగంగానే తాజాగా ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలో సమర్థత, అనుభవానికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు.

**హైబ్రిడ్ మోడ్ మహానాడుకు గిన్నిస్ రికార్డ్స్ పురస్కారం..**

దేశంలోనే తొలిసారి టీడీపీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మోడ్ మహానాడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కనుందని, ఎల్ఈడీ స్క్రీన్స్, డిజిటల్ అటెండెన్స్, వంటి విభిన్న ఆలోచనలతో ఈ మహానాడు పార్టీ చరిత్రలో ప్రత్యేకస్థానం పొందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. దేశ ఆర్థిక పరిరక్షణ కోసమే వినూత్న విధానంలో ఈ సారి టీడీపీ పండగను సరికొత్తగా నిర్వహించాలని అధినేత చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ఆలోచన చేశారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహానాడు నిర్వహణలోనూ మార్పులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్ల నుంచి ఒక్కో క్లస్టర్ పరిధిలో 500 మంది చొప్పున నియోజకవర్గంలో 5 నుంచి 6 వేల మంది భాగస్వాములు అవుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలోనే శాశ్వత సభ్యత్వాల స్థానంలో చిలకలూరిపేట మూడో స్థానంలో నిలిచిందని, నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. చంద్రబాబు మార్గదర్శకాలు, లోకేశ్ సూచనలు, అనుగుణంగా మహానాడును విజయవంతం చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్యక్షంగా నెల్లూరులో మహానాడు నిర్వహించి ఉంటే వేల వాహనాలకు లక్షల లీటర్ల ఇంధన ఖర్చయ్యేదన్నారు.

**ప్రజారోగ్య పరిరక్షణే ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రథమ కర్తవ్యం**

నియోజకవర్గంతో పాటు.. పల్నాడు ఇతర జిల్లాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్తిపాటి ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తోందని, దానిలో భాగంగానే 29వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారికి ఉచిత వైద్యసేవలే కాకుండా .. కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని చెప్పారు. శిబిరానికి వచ్చే ప్రజలకోసం భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రతిఏటా మే 29న ప్రత్తిపాటి ఫౌండేషన్, ప్రముఖ వైద్య సంస్థలతో కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. ఈ తరహా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ అనారోగ్య సమస్యల నుంచి బయటపడాలని ప్రత్తిపాటి సూచించారు.విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వార్ రాష్ట్ర కార్యదర్శి ఆడక స్వాములు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, షేక్ మస్తాన్ వలి, మురకొండ మల్లిబాబు, షేక్ వహబ్, గంజి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ బాలికల శారీరక వ్యాయామం గురించి వివరించిన..మేడ పి అంగన్వాడి వర్కర్లు



**త్రిపురాంతకం మే 26 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో మంగళవారం రోజు మేడపి మెట్ట అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడీ వర్కర్లైన జి అరుణకుమారి ఎన్ రమాదేవి ఎన్ సుభాషిని ఎం అరుణ కిషోర్ బాలికల శారీరక వ్యాయామం గురించి వివరించటం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అరుణ కుమారి మాట్లాడుతూ ఉదయం సాయంత్రం వ్యాయామం చేయాలని ఆకుకూరలు కాయగూరలు తినాలని క్లాస్ రూంలో ఎక్కువసేపు కూర్చోకుండా కొంచెం నడక వ్యాయామం అవసరమని తెలియజేశారు. అలాగే ×ం=ా ఫోన్ కాల్స్ గురించి లబ్ధిదారులకు బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు బాలింతలు గ్రామ పెద్దలు అందరూ హాజరవ్వడం జరిగింది

## జాతీయ రహదారిపై మడికి వద్ద ట్రాక్టర్ ఢీకొని నర్సరీ కూలీ మృతి



**ఆలమూరు, మే 26 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మడికి వద్ద 216 ఏ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నర్సరీ కూలీ దుర్మరణం పాలయ్యాడు. ఆలమూరు ఎస్సై జి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం చొప్పెల్ల గ్రామానికి చెందిన రాయుడు త్రిమూర్తులు (45) రాజమహేంద్రవరం సమీపంలోని కడియపులంక నర్సరీలో కూలీగా పనిచేస్తున్నాడు.ప్రతిరోజులాగే మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పనికి బయలుదేరాడు.మడికి మార్కెట్ సమీపంలోని జాతీయ రహదారిపై ఉదయం సుమారు 4.30 గంటల సమయంలో ఇటుకల లోడుతో ముందువెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న త్రిమూర్తులు అప్రమత్తం కాకముందే ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టాడు. ప్రమాద సమయంలో చీకటి ఉండటం కూడా ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది.ఈ ప్రమాదంలో త్రిమూర్తులకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న ఆలమూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మృతుని కుమారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## పెద శంకర్లపూడిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో "సాగుకు సమాయత్తం"

--పంట అవశేషాలు కాల్చొద్దు

--ఎల్‌నినో ప్రభావంతో త్వరిత సాగుకు సూచనలు

--పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి

--వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలి

--ఏవో జోకా అమృత



**ప్రత్తిపాడు, మే 26 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి గ్రామంలో మంగళవారం "సాగుకు సమాయత్తం" కార్యక్రమాన్ని ఏవో జోకా అమృత నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు పంటల సాగు,వర్షాభావ పరిస్థితులు,పంట బీమాపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏవో జోకా అమృత మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా త్వరగా నాట్లు వేసుకోవాలని సూచించారు.అలాగే స్వల్పకాలిక వరి రకాలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల భూమిలోని పోషకాలు తగ్గిపోవడంతో పాటు పంట దిగుబడులు దెబ్బతింటాయని,వాతావరణ కాలుష్యం పెరుగుతుందని రైతులకు వివరించారు.అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ పంట అవశేషాలను కాల్చవద్దని సూచించారు.అలాగే రైతులు సార్వా సాగు పూర్తయ్యిన వెంటనే తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని ఏవో జోకా అమృత తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో పంట బీమా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విఏఏ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండకు మహర్దశ

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి

**అనంతపురం (ఉరవకొండ) మే 26 (అఖండ భూమి న్యూస్):** ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న 32 రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు రూ.6.33 కోట్ల రూపాయల నిధులు మంజూరుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి చేశారు. ఇందుకోసం గాను ఆయన మంగళవారం ప్రత్యేక జీవో (జీవో ఆర్టీ నంబర్. 452) ను విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కొద్దిరోజుల క్రితం, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవన నిర్మాణాలకు నిధులు తీసుకువచ్చేందుకు కృషి చెయ్యగా, తాజాగా మంగళవారం మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తి చేయడం కోసం రూ.6.33 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ మంగళవారం ప్రత్యేక జీవో విడుదల చేయడం జరిగింది. వ్యవసాయ మరియు సహకార శాఖ బడ్జెట్ అంచనాలు మేరకు 2026-27 లో రైతు సేవ కేంద్రాలకి రూ. 6.33 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదల చేస్తూ ప్రభుత్వ ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న 32 రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం కోసం నిధులను విడుదల చేయాలని కోరడం జరగగా, జీవో ఆర్టీ నంబర్ 452 ను ఉరవకొండ నియోజకవర్గంలోని 32 రైతు సేవ కేంద్రాల భవనాల పనులను పూర్తి చేయడానికి రూ.6.33 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఈరోజు (26.05.2026) జీవోను విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ, రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణాలు వేగవంతం కానున్నాయి.



# బిజెపిని బలోపేతం చేయాలి

బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంకాల్ రెడ్డి.

**అనంతపురం (తాడిపత్రి) మే 26 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత బిజెపి నాయకులతో పాటు కార్యకర్తలందరిపై ఉందని బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంకాల రెడ్డి మరియు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి వి ప్రతాపరెడ్డిలు అన్నారు. భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు అధ్యక్షతన మంగళవారం ఏపీఆర్ ప్యారడైజ్ లో పట్టణ కార్యవర్గ సమావేశం జరిగింది. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల కాలం నుండి ప్రవేశపెట్టిన పథకాలను, మరియు దేశాభివృద్ధికి తీసుకున్న సంచలన నిర్ణయాలను ప్రజలకు వివరించి బిజెపి పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని వారు అన్నారు. అనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన విషయాల మీద దిశా నిర్దేశం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త పార్టీ కోసం రోజుకు 2 గంటలు పనిచేస్తూ వార్డుల్లో అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు సేవ చేయాలనీ సూచించారు. అనంతరం బిజెపి పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలోకి చేరిన రాజు, శివశంకర్, ఉమా మహేశ్వరీ, రాంప్రసాద్ లను బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ రంగనాథ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గునిశెట్టి శివ సంజీవ, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం ఘన మద్దిలేటి, ఎస్ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందాల శివ, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు శింగరి రవితేజ, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షురాలు పోకూరి అమరవాణి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు చిప్పల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి జూటూరు ఒబిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరబద్రయ్య, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ - జగ్గంపేట నియోజకవర్గం




**జగ్గంపేట మే 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో 12 క్లస్టర్లలో డిజిటల్ మహానాడు 2026కు సర్వం సిద్ధంబి తెలుగుదేశం పార్టీ మహా పండుగ, పసుపు పండుగ బి"మహానాడు2026"బిను వర్చువల్ విధానంలో బిడిజిటల్ మహానాడుబిగా నిర్వహించేందుకు జగ్గంపేట నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నియోజకవర్గ పరిధిలోని 12 క్లస్టర్లలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తిచేశారు:

జగ్గంపేట నియోజకవర్గం - డిజిటల్ మహానాడు 2026 క్లస్టర్ల వివరాలు

1. కృష్ణుడిపాలెం
ఇన్‌చార్జ్: హలోనెన్ ప్రశాంత్ కుమార్ (కన్నబాబు)
వేదిక: గోపికృష్ణ ఫంక్షన్ హాల్-కృష్ణుని పాలెం
మండలం: గోకవరం

2. రంప యర్రంపాలెం
ఇన్‌చార్జ్: ఉంగరాల రాముడు
వేదిక: ధరణి ఫంక్షన్ హాల్-గోకవరం
మండలం: గోకవరం

3. కామరాజుపేట
ఇన్‌చార్జ్: అడపా భరత్ కుమార్
వేదిక: శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్-కొత్తపల్లి
మండలం: గోకవరం

4. మురారి
ఇన్‌చార్జ్: జాస్తి వసంత్
వేదిక: మురారి ఫంక్షన్ హాల్
మండలం: గండేపల్లి

5. ఉప్పలపాడు
ఇన్‌చార్జ్: అడబాల భాస్కర రావు
వేదిక: పరిణయ ఫంక్షన్ హాల్
బి: జెడ్ రాగంపేట, జగ్గంపేట
మండలం- గండేపల్లి

6. నాయకంపల్లి
ఇన్‌చార్జ్: పాలకుర్తి ఆదినారాయణ
వేదిక: సాయి అలేఖ్య కళ్యాణ మండపం -కాట్రావులపల్లి
మండలం: గండేపల్లి

7. మల్లిశాల
ఇన్‌చార్జ్: పైడిపాల సూర్యనారాయణ
వేదిక: చల్లా నాగేశ్వరరావు కళ్యాణ మండపం-రాజపూడి
మండలం: జగ్గంపేట

8. ఇర్రిపాక
ఇన్‌చార్జ్: బస్వా సత్య ప్రకాష్ రావు
వేదిక: ఎమ్మెల్యే గారి ఇల్లు, ఇర్రిపాక
మండలం: జగ్గంపేట

9. జగ్గంపేట
ఇన్‌చార్జ్: దేవరపల్లి మూర్తి
వేదిక: క్షత్రియ పరిషత్ జగ్గంపేట
మండలం: జగ్గంపేట

10. బూరుగుపూడి
ఇన్‌చార్జ్: పాటంశెట్టి మురళీ కృష్ణ
వేదిక: అధికారి పెద్ద కాపు కళ్యాణ మండపం
బి: గోకవరం రోడ్డు, జగ్గంపేట
మండలం కిర్లంపూడి

11. కిర్లంపూడి
ఇన్‌చార్జ్: కుర్ల వెంకట రమణ మూర్తి
వేదిక: తోట గోపాల కృష్ణ కళ్యాణ మండపం కిర్లంపూడి. మండలం
: కిర్లంపూడి

12. భూపాలపట్నం
ఇన్‌చార్జ్: తోట రవి
వేదిక: జోకా శ్రీను కళ్యాణ మండపం రాజుపాలెం కిర్లంపూడి మండలం

ప్రతి క్లస్టర్‌లో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం మంచినీళ్లు నుండి స్నాక్స్, భోజనం వరకు అన్ని వసతులు కల్పిస్తున్నారు.

అమరావతి కేంద్ర కార్యాలయం నుండి జాతీయ టీడీపీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ గారు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ యాదవ్ గారు, జగ్గంపేట ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు మహానాడులో పాల్గొని వర్చువల్‌గా తమ సందేశాన్ని అందిస్తారు.

"సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు" అనే నినాదంతో జరుగుతున్న ఈ డిజిటల్ మహానాడును విజయవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ తమ క్లస్టర్లలో పెద్దఎత్తున పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ జగ్గంపేట నియోజకవర్గ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది. ఇట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం జగ్గంపేట నియోజకవర్గం

# కాకినాడ జిల్లాలో ఖరీఫ్ 2026 సాగుకు పకడ్బందీ కార్యాచరణ

జూన్ 1 నుంచి గోదావరి డెల్టాకు నీటి విడుదల

**కాకినాడ, మే 26 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లాలో ఖరీఫ్ 2026 పంటలకు సాగునీరు అందించేందుకు కలెక్టరేట్‌లో నేడు జిల్లా నీటిపారుదల సలహా మండలి (ఐఏబీ) సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, శాసన సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు పాల్గొన్నారు.







**ముఖ్య హైలైట్స్:**

- నీటి విడుదల తేదీలు ఖరారు:
- గోదావరి డెల్టా సిస్టమ్: 01.06.2026 నుంచి విడుదల. 1,37,848 ఎకరాల ఆయకట్టుకు 19.29 టీఎంసీ కేటాయింపు.
- ఏలేరు రిజర్వాయర్: 01.07.2026 నుంచి విడుదల. 53,017 ఎకరాలకు 7.70 టీఎంసీ కేటాయింపు.
- పంపా రిజర్వాయర్: 01.07.2026 నుంచి విడుదల. 12,005 ఎకరాలకు 1.38 టీఎంసీ కేటాయింపు.
- సుబ్బారెడ్డి సాగర్: 09.08.2026 నుంచి విడుదల. 9,900 ఎకరాలకు 1.198 టీఎంసీ కేటాయింపు.
- మొత్తం ఆయకట్టు: జిల్లాలోని 4 ప్రధాన ప్రాజెక్టుల కింద ఖరీఫ్ 2026లో 2,12,770 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక.

**- పూర్తి కేటాయింపు:**

అవసరమైన మొత్తం 29.628 టీఎంసీ నీటిని ఈ సీజన్‌కు కేటాయించారు.

- రైతులకు భరోసా: కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు శ్రీ జి. శ్రీనివాసరావు ఈ మేరకు వివరాలు వెల్లడించారు. రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు పూర్తి సహకారం అందిస్తుందని సమావేశంలో స్పష్టం చేశారు.

## మట్కా నిర్వాహకురాలి అరెస్ట్

రూ. 26 వేలు నగదు, ఆరు లీటర్ల ఐడి అరక్ స్వాధీనం.

**అనంతపురం (తాడిపత్రి) మే 26 (అఖండ భూమి న్యూస్):** పట్టణ పరిధిలోని చేనేత కాలనీలో దస్తి సరస్వతి అనే మహిళ మట్కా నిర్వాహకురాలిని మంగళవారం అరెస్టు చేసినట్లు తాడిపత్రి పట్టణ పోలీసులు తెలిపారు. తమకు రాబడిన సమాచారం మేరకు, సిబ్బందితో కలిసి దాడులు చేయగా, కాలనీలో నిందితురాలు సరస్వతి నుండి మట్కా చిట్టీలు, ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచుకున్న నిషేధిత ఐడి అరక్ తో పాటు, రూ. 26,180 ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకొని, నిందితురాలిని రిమాండ్కు పంపినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## టీడీపీ కార్యకర్త మృతి

కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు



**వెల్దుర్తి, మే 26 (అఖండ భూమి) :** వెల్దుర్తి మండల పరిధిలోని పిక్కినేని పల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్త తిమ్మయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్ గ్రామానికి చేరుకుని తిమ్మయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తిమ్మయ్య పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నిబద్ధత గల కార్యకర్త అని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తిమ్మయ్యకు నివాళులర్పించారు.

## కొత్తపేట కానుగ వంకలో 'జలహారతి' పనులకు భూమిపూజ

**దేవనకొండ, మే 26 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ సమీపంలో గల కానుగ వంకలో మంగళవారం 'జలదార - జలహారతి' 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులు సాగునీటి ఇబ్బందులను తొలగించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.





కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మల్లేపల్లి రంగుడు, సొసైటీ ఛైర్మన్ రాజశేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప తదితరులు పాల్గొన్నారు. బిజెపి మండల కన్వీనర్ బొల్లెద్దుల కిరణ్ కుమార్, జనసేన నాయకులు రామాంజనేయులుతో పాటు కూటమికి చెందిన ముఖ్య నాయకులు మల్లయ్య, గిడ్డయ్య గౌడ్, రంగన్న, వీరేష్, మల్లికార్జున, భాస్కర్, సురేష్ మరియు ఇతర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం మే 26 (అఖండ భూమి న్యూస్):** కె. నాగరాజు, కర్నూలు వారు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,01,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.శ్రీ కె. నాగరాజు, కర్నూలు వారు ఈ రోజు (26.05.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,01,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## జగ్గంపేటలో డిజిటల్ మహానాడుకు సన్నాహాలు ముమ్మరం

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో అబ్జర్వర్ అల్లాడ స్వామి నాయుడు కీలక భేటీ





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో ఈనెల 27, 28 తేదీలలో 12 క్లస్టర్లలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న డిజిటల్ మహానాడు కార్యక్రమ ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.

**అబ్జర్వర్ నియామకం:** డిజిటల్ మహానాడు నిర్వహణ అబ్జర్వర్‌గా అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు నియమితులయ్యారు.

**ఉన్నతస్థాయి సమీక్ష:** మంగళవారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలోని ఎమ్మెల్యే స్వగృహంలో జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు లి జ్యోతుల నెహ్రూలి తో అల్లాడ స్వామి నాయుడు సమావేశమయ్యారు.

**చర్చాంశాలు:** నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణ, ఏర్పాట్లు, కార్యకర్తల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంపై విస్తృతంగా చర్చించారు. డిజిటల్ మహానాడును విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ రూపొందించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:** రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కిర్లంపూడి మండల టీడీపీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశి బాబు, క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చినబాబుతదితరులు పాల్గొని తమ సూచనలు అందించారు.

**మహానాడు లక్ష్యం:** పార్టీ విధానాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి డిజిటల్ వేదికగా చేరవేయడం, కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపడమే డిజిటల్ మహానాడు ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. జగ్గంపేటలో మహానాడును చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు.

అఖండ భూమి

బుధవారం 27-05-2026

# లింగాపూర్ గ్రామంలో 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్న పోలీసులు





**బెల్లంపల్లి మే 26 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా లింగాపూర్ గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్య రంజిత్,నివాసం లింగాపూర్,తన ఇంటి వద్ద అక్రమంగా కలిగి ఉన్న 20 లీటర్ల గుడుంబాను అలాగే బానోత్ వాగేష్,నివాసం లింగాపూర్,తన ఇంటి వద్ద అక్రమంగా కలిగి ఉన్న 05లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా సుమారు 1200 లీటర్ల గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకం,ఇతర సామగ్రిని ధ్వంసం చేయడం జరిగింది.అలాగే 30 మోటార్ సైకిళ్లు,5ఆటోలు,4ట్రాలీల వాహన పత్రాలను తనిఖీ చేసి,సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించడం జరిగింది.ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ గారు ప్రజలతో మాట్లాడుతూ గుడుంబా తయారీ,నిల్వ విక్రయం చట్టవిరుద్ధమని తెలియజేశారు. గుడుంబా సేవించడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని వివరించారు.ఎవరైనా గుడుంబా తయారు చేసినా,నిల్వ ఉంచినా లేదా విక్రయించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అనంతరం సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం,ట్రాఫిక్ నియమాలు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్.ఐ కిరణ్,తాళ్ళగురిజాల ఎస్.ఐ రామకృష్ణ,ఏ.ఎస్.ఐ అలీ,ఏ.ఎస్.ఐ తిరుపతి,బెల్లంపల్లి రూరల్ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణ,శాంతి భద్రతలపైన పోలీస్ ప్రత్యేక నిఘా





**బెల్లంపల్లి మే 26 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించడంతో పాటు,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో గౌరవంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీకి అధికారులు మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది నుంచి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.తదుపరి స్టేషన్ పరిసరాలను పరిశీలించి,స్టేషన్ రిసెప్షన్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు,రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలు,ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను కూడా సీపీ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.పాత కేసులన్నింటినీ పరిశీలించి,ముఖ్యంగా హత్య కేసుల దర్యాప్తును పూర్తి చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుతం గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సీపీ పేర్కొన్నారు.ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించడంతో పాటు,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో గౌరవంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.బాధితుల సమస్యలను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని అయన ఆదేశించారు. పోలీస్ అధికారులు విధి సమయంలో తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు.జీరో ఎఫ్ ఐ ఆర్ తో పాటు అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. కొన్ని రకాల నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా సంఘటన స్థలానికే వెళ్లి



ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం దాదాపు 80 నుంచి 90 శాతం కేసుల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని, వెంటనే స్పందించి బాధితులకు సేవలు అందిస్తామని సీపీ తెలిపారు.హైవే ప్రాంతాలు,అభివృద్ధి చెందుతున్న బస్తీల పరిధిలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. భూవివాదాల్లో పోలీసుల జోక్యం లేకుండా చట్టపరమైన విధానంలో వ్యవహరించాలని అధికారులకు అవసరమైన సూచనలు చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ, క్రమశిక్షణ,పరిశుభ్రత,నేర కేసుల దర్యాప్తులో సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని సీపీ అభినందించారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్,తాళ్ల గురిజాల ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ చివరికి గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలి : ప్రత్తిపాటి

అన్నిశాఖల సిబ్బంది గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలి.

అనుకున్న సమయానికి పనులు పూర్తికాకుంటే చర్యలు తీసుకుంటాం

రెండో దశ టిడ్కో గృహ నిర్మాణ పనుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట మే 26 (అఖండ భూమి న్యూస్):** నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి కాకుంటే, చెప్పిన సమయానికి లబ్ధిదారులకు ఇళ్లు ఎలా అప్పగిస్తామని, వచ్చే నెలాఖరు నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన పూర్తి కావాల్సిందేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. మంగళవారం ఆయన టిడ్కో గృహ సముదాయంలో జరుగుతున్న రెండోదశ ఇళ్ల నిర్మాణపనుల్ని స్వయంగా పరిశీలించారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు పరిశీలించిన ప్రత్తిపాటి.. కొన్నిచోట్ల పనులు అసంపూర్తిగా ఉండటంపై అధికారుల్ని ప్రశ్నించారు. విద్యుత్ లైన్ ఏర్పాటులో ఎందుకు జాప్యం జరుగుతోందని ట్రాన్స్ కో సిబ్బందిని ప్రశ్నించారు. అవసరమైతే అదనపు పనివాళ్లను నియమించి అయినా పనులు జరిపించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి పైపులైన్ ఏర్పాటు. రోడ్ల నిర్మాణం సహా ప్రధాన పనులన్నీ అనుకున్న సమయానికి పూర్తి కావాల్సిందేనని తేల్చిచెప్పారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ.. పనుల్లో వేగం పెరిగేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ ఆఖరి నాటికి గృహ ప్రవేశాలు జరిగి తీరాలని, అందుకు అవసరమైన విధంగా పనుల్లో వేగం పెంచాలన్నారు. డెడ్ లైన్ ప్రకారం పనులు పూర్తికాకుంటే అధికారులపై చర్యలుంటాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఫేజ్-2 లో నిర్మించే 1008 ఇళ్లతో పాటు.. గృహ లబ్ధిదారులకోసం నిర్మిస్తున్న దుకాణ సముదాయం, అంగన్ వాడీ భవనం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాల భవనాల నిర్మాణాలు కూడా త్వరితగతిన పూర్తికావాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఇకపై వారానికోసారి పనుల పురోగతిని పరిశీలిస్తానన్న ప్రత్తిపాటి.. ఆ సమయంలో టిడ్కో ఎస్ఈ తో సహా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. టిడ్కో గృహాల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట నియోజకవర్గం అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, టిడ్కో గృహాల అధికారి రాజేష్, షాపుంజి పల్లంజి అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేరికపై ప్రత్యేక పర్యవేక్షణ 100% ఎన్రోల్మెంట్ లక్ష్యంగా చర్యలు

మార్కాపురం డీఈఓ సామా సుబ్బారావు



**యర్రగొండపాలెం, మే 26 (అఖండ భూమి న్యూస్):** వై పాలెం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో విద్యార్థుల చేరికలు, పాఠశాలల వారీ డేటా మరియు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష సమావేశం గౌరవ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) సామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి యం. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మరియు త్రిపురాంతకం మండలాల విద్యాశాఖాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు. సమావేశానికి గైర్హాజరైన 3 ప్రధానోపాధ్యాయులకు మెమోలు జారీ చేయడం జరిగింది. సమీక్షలో భాగంగా సచివాలయ పరిధిలోని పాఠశాలల వివరాలు, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల సంఖ్య, ఇప్పటికే పాఠశాలలో చేరిన వారు మరియు ఇంకా చేరని వారి సమగ్ర సమాచారంపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ఒక్కరూ సంబంధిత డేటాతో సిద్ధంగా ఉండాలని డీఈఓ సూచించారు. ఇంకా పాఠశాలలో చేరని పిల్లలను గుర్తించి, వారిని 100 శాతం పాఠశాలల్లో చేర్చేందుకు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్ఎంటీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ వెల్ఫేర్ అధికారులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరిగి చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఏ గ్రామాన్ని సందర్శించారో, అక్కడ ఎంతమంది పిల్లలు చేరారో, ఇంకా చేరని వారి వివరాలు మరియు చేరకపోవడానికి గల కారణాలను ఎంఈఓలకు నివేదించాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని డీఈఓ ప్రస్తావించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించే చర్యలపై కూడా సమావేశంలో చర్చించారు. తదుపరి జిహెచ్ఎస్ వై పాలెం బడి పిలుస్తుంది( ఎస్ ఎస్ సి లో 500 పై వచ్చిన)వాల్ పోస్టర్లు డీఈవో ఆవిష్కరించారు కార్యక్రమంలో ఎంఈఓలు ఆంజనేయులు, మల్లా నాయక్, భాస్కర్, ఇందిరా ప్రసాద్, తులసీమల్లికార్జున నాయక్, రాజశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతన డీఈఓగా తొలిసారిగా మండలానికి విచ్చేసిన సందర్భంగా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, యూనియన్ ప్రతినిధులు సీఆర్ఎంటీలు పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మహానాడు విజయవంతానికి కృషి చేయాలి

**జి.మాడుగుల, మే 26 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగులలో ఈ నెల 27, 28 తేదీల్లో స్థానిక వెలుగు డిఆర్డిఏ భవనంలో నిర్వహించనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు వి.కొండలరావు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఎంపీపీ లోంబారి అప్పలరాజు మాట్లాడుతూ పార్టీ గుర్తింపు కార్డులతో హాజరై అటెండెన్స్ నమోదు చేసుకోవాలని, పసుపు చొక్కాలతో రావాలని సూచించారు. మండలానికి సంబంధించిన సమస్యలు, సూచనలను తీర్మానాల రూపంలో పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపేందుకు సలహాలు ఇవ్వాలని తెలిపారు. రెండు రోజుల పాటు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం, క్లస్టర్ ఇంచార్జ్ వి.చిరంజీవి నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి.శాంతికుమారి, పలువురు నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దాపురం ఆర్డీఓగా రాధాకృష్ణమూర్తి నియామకం

**పెద్దాపురం మే 26 (అఖండ భూమి న్యూస్):** పెద్దాపురం రెగ్యులర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డిఓ) గా రాధాకృష్ణమూర్తి నియమితులు అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. సామర్లకోట మండలం వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుళ్ల ఘటనకు సంబంధించి బాధ్యులను చేస్తూ అప్పటి పెద్దాపురం ఆర్డీఓ కే.శ్రీరమణిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. శ్రీరమణి సస్పెన్షన్ తర్వాత ఆ బాధ్యతలను ఇన్‌చార్జిగా ఎన్.శ్రీధర్ చూసుకున్నారు. ప్రస్తుతం పూర్తిస్థాయి (రెగ్యులర్) ఆర్డీఓగా రాధాకృష్ణమూర్తిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన త్వరలోనే బాధ్యతలు స్వీకరించ నున్నారు.

# మాచవరం లో ఈదురు గాలులకు 100 కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ ఏఈ శంకర్రావు





**మాచవరం మే 26 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో ఈదురు గాలులకు సుమారు వందకు పైగా విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయని మాచవరం మండల విద్యుత్ ఏఈ శంకర్రావు మంగళవారం తెలిపారు. సోమవారం ఈదురు గాలులు వర్షం ఏకధాటిగా పట్టడంతో ఒక్కసారిగా విద్యుత్ స్తంభాలు నెలకొరిగి పోయాయి దీంతో గంటలపాటు విద్యుత్ నిలిపివేయాల్సి వచ్చింది అన్నారు రాత్రి 12 గంటల వరకు తమ సిబ్బందితో విద్యుత్ మరమత్తు పనులు చేశామని తేదీ మంగళవారం కూడా మాచవరం నుండి తంగెడ మేజర్ వరకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను ప్రత్యేక ప్రోక్లైన్ ద్వారా తిరిగి మనం మచ్చలు చేపడుతున్నామన్నారు కొన్ని ప్రాంతాల్లో 33 కెవి వైర్లు కూడా ఫెయిల్ కావడంతో కొత్త కేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు ఎల్ ఐ విజయ్ కుమార్ ఎల్ ఎం,జేఎల్ఎంలు విద్యుత్ సిబ్బంది సహకారంతో పనులు శరవ.

# యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నియామకం






**హైదరాబాద్ ( ఎబి నెట్వర్క్ ) మే 26 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో సేవలు అందిస్తున్న రాయీ ట్రస్ట్ విభాగమైన యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఖఎ=జ) సంస్థలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాకు చెందిన ప్రభ నలోల ను మరియు మద్దెల ప్రేమ్ కుమార్‌లను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా నియమించినట్లు సంస్థ చైర్మన్ మాధవ్ బి. తెలిపారు. సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ, ప్రజలకు న్యాయం అందించడం, బాధితులకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలలో వీరు చురుకుగా పాల్గొని సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియమితులైన సభ్యులకు సంస్థ ప్రతినిధులు, సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# మహిళ వారోత్సవాలలో భాగస్వాములు కావాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాతో పాటు దోమకొండ మండలంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు తేదీ 25 నుండి 30 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళ వారసవాలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ విజయవంతం చేయాలని సహించారు. అనంతరం మీ సందర్భంగా మాట్లాడుతూ. మహిళల పైన జరుగుతున్న అగత్యాలో గురించి సాంఘిక భద్రత, పౌష్టికాహారం, సాధికారత, ఆరోగ్యము, వీటిపైన సమీక్ష సమావేశం నిర్వహించి మహిళల పట్ల ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి అవగాహన సదస్సు మండల సమైక్య దోమకొండ లో నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఐసిడిఎస్ సిడిపిఓ సూపర్వైజర్ ,మహిళలు హాజరైనారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో రూ.3.50 కోట్ల గాంధారి స్టేడియం మంజూరు


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

YAT&C (Sports) Department – Request for sanction of Rs.3.50 Crores for construction of Mini Stadium at Gandhari (V&M), Kamareddy District during the financial year 2026-27 – Administrative Sanction Accorded - Orders - Issued.

YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (SPORTS) DEPARTMENT

G.O.Rt.No.151 Dated:22.05.2026

Read the following:

From the VC&MD, Sports Authority of Telangana, Hyderabad, Lr.No.SATG/Infra/120/Kamareddy/2017, Dt:22.12.2025 & 16.03.2026.

@@@

ORDER:

In the reference read above, the Vice Chairman & Managing Director, Sports Authority of Telangana, Hyderabad has requested the Government to accord administrative sanction for an amount of Rs.3.50 Crores with additional budget under the Capital Head of Account 4202-03-102-25-04-530-531 towards construction of the Mini Stadium at Gandhari (V&M), Kamareddy District.

2. Government after careful examination of the request, hereby accord administrative sanction for an amount Rs.3.50 Crores (Rupees Three Crores and Fifty Lakhs only) from the available budget of B.E.2026-27 under the Capital Head of Account "4202-03-102-25-04-530-531" to the Vice Chairman & Managing Director, Sports Authority of Telangana, Hyderabad towards construction of the Mini Stadium at Gandhari (V&M), Kamareddy District.

3. The Vice Chairman & Managing Director, Sports Authority of Telangana, Hyderabad shall take further necessary action accordingly, subject to compliance with other procedures and rules in vogue.

4. This order issues with the concurrence of the Finance (EBS.I) Department vide their U.O. No. 3721346/145/EBS.I/A2/2026, Dated:20.04.2026.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

JAYESH RANJAN
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Vice Chairman & Managing Director,
Sports Authority of Telangana, Hyderabad.
Copy to:
The P.S. to Hon'ble Minister for Sports & Youth Services.
The P.S. to Special Chief Secretary to Government,
YAT&C (Sports) Department.
The Finance (EBS.I) Department.
SF/SCs.


//FORWARDED BY :: ORDER//
SECTION OFFICER

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 26 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో మరో చారిత్రాత్మక అడుగు పడింది. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో గాంధారి మండలం కు రూ.3.50 కోట్ల భారీ నిధులతో మినీ స్టేడియం మంజూరైంది. ఏళ్ల తరబడి గాంధారి ప్రజలు, యువత కలగా ఎదురుచూసిన స్టేడియం నిర్మాణం ఇప్పుడు నిజం కావడంతో మండల వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. క్రీడాకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మదన్ మోహన్ తీసుకున్న ఈ నిర్ణయం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రామీణ ప్రాంత యువత కూడా జాతీయ స్థాయిలో రాణించాలని లక్ష్యంగా పెట్టుకొని క్రీడా రంగ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. గాంధారి అభివృద్ధి కోసం ప్రతి అంశంలో ముందుండే నాయకుడిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రజలు కొనియాడుతున్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడు", "అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే ప్రజానాయకుడు" అంటూ మండల ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. రూ.3.50 కోట్ల మినీ స్టేడియం మంజూరు గాంధారి చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై బీసీవై పార్టీ పోరాటం

**జి.మాడుగుల, మే 26 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో భారత చైతన్య యువజన పార్టీ జిల్లా అధ్యక్షుడు కిల్లో రాజన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, ఆర్టీఈ చట్టం అమలు లోపాలు, ఉపాధ్యాయుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఆర్టీఈ చట్టం ప్రకారం 25 శాతం ఉచిత సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతి లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, ఉపాధ్యాయులకు న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీవై పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ముమ్మిడివరం నియోజవర్గం బీజేపీ నేతలు



**కాత్రేనికోన మే 26 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ కాలేజీ ఆడిటోరియంలో రెండు రోజులపాటు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ అభియాన్ 2026 జిల్లా కార్య శా ల సందర్భముగా విచ్చేసిన కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, ముమ్మిడివరం నియోజవర్గం మార్కెటింగ్ యాడ్ వైస్ చైర్మన్ గొల్ల కోటి వెంకటరెడ్డి డైరెక్టర్ మట్ట సూరిబాబు ఐ పోలవరం మండల బీజేపీ అధ్యక్షులు భైరవమూర్తి, ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు విశేష కృషి చేయాలని సూచించారు.

# ఏవో నాగం సుధామాధురి ఆధ్వర్యంలో “సాగు సమాయత్తం” కార్యక్రమం

పంట అవశేషాలు కాల్చడం వల్ల భూసారానికి కలిగే నష్టంపై రైతులకు అవగాహన

ఆకు మడుల తయారీ,ఖరీఫ్ సీజన్‌లో అనుకూల పంటలపై సూచనలు



**కిర్లంపూడి, మే 26 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం కిర్లంపూడి, రామకృష్ణాపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సాగు సమాయత్తం కార్యక్రమం ఏవో నాగం సుధామాధురి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో నాగం సుధామాధురి మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం,పర్యావరణంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని రైతులకు వివరించారు.ఆకు మడుల తయారీ విధానం,ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయవలసిన అనుకూల రకాల పంటల గురించి వివరించారు.అదేవిధంగా రైతులు తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ పథకం కింద ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలని సూచించారు.ఎరువుల పంపిణీ ఇకపై యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు.అలాగే పీఎం ఫసల్ భీమా యోజన పథకం ప్రయోజనాలు,క్లెయిమ్ విధానం గురించి రైతులకు సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ఆకుల సురేష్, వీఏఏలు మణికంఠ,రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం

26 మంది వాహనదారులపై కేసులు నమోదు

10 మందికి జైలు,16 మందికి జరిమానా



**కాకినాడ,జిల్లా ప్రత్తిపాడు మే 26 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ ట్రాఫిక్ 1, 2 పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందిపై కేసులు నమోదు చేశారు.వీరిలో మొత్తం కేసులపై కోర్టు శిక్షలు విధించింది.10 మందికి జైలు శిక్ష విధించగా,ఒకరికి 5 రోజులు,ఇద్దరికి 3 రోజులు, నలుగురికి 2 రోజులు,ముగ్గురికి 1 రోజు చొప్పున జైలు శిక్ష ఖరారైంది.మిగిలిన 16 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1.60 లక్షల జరిమానా విధించారు.ట్రాఫిక్ 1 పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులు,ట్రాఫిక్ 2 పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

# క్రీస్తు సంఘ సువార్తికులు ఐక్యత కలిగి దేవుని సేవ చేయాలి

– జిల్లా గౌరవ అధ్యక్షులు సన్నెపోగు సుందర రాజు, సువార్తికులు ముటుకూరి దేవదానం.






**దోర్నాల మే 26 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు యర్రగొండపాలెం పట్టణంలో ఇందిరా నగర్ లో ఉన్న క్రీస్తు సంఘము బిల్డింగ్ నందు మార్కాపురం జిల్లా క్రీస్తు సంఘముల ప్రిచర్స్ చారిటబుల్ సొసైటీ రిజి నెం: 146ల2026 ఆద్వర్యం లో జిల్లా సహవాస కూడిక జరిగినది. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథులు గా సొసైటీ అద్యక్షులు చాట్ల గంగయ్య పాల్గొన్నారు, గౌరవ అధ్యక్షులు సన్నెపోగు సుందర రాజు మాట్లాడుతూ క్రీస్తు సంఘ సువార్తికులు ఐక్యత కలిగి దేవుని సేవ చేయాలి అని బోధించిరి, మరొక సువార్తికులు భవనాసి వెంకటయ్య మాట్లాడుతూ సేవకులు సహోదర ప్రేమ కలిగి ఉండాలని బోధించడం జరిగింది అలాగే మరొక సువార్తికులు ముటుకూరి దేవదానం మాట్లాడుతూ సువార్తికులు ఒకరికొకరు సహకారంగా ఉంటూ దేవునిలో పని లో సహవాసం కలిగి ఆత్మీయంగా అభివృద్ధి చెందాలని వాక్యమును ప్రకటించిరి. ఈ కార్యక్రమంలో చిలక కోటయ్య, బెతం యోహాను, దర్శనం ఏలియా, బోయలపల్లి యేసయ్య, కె నరసయ్య, బుదాల సుబ్బయ్య, మంద ప్రభాకర్, ఓ ప్రకాష్ రావు, కె నాగయ్య, బూదాల జాన్ బాబు, ఆర్ కాశయ, చాట్ల రాజు, పులుకూరి కోటేష్ తదితర జిల్లా క్రీస్తు సంఘ సువార్తికులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# జిల్లా విద్యాశాఖాధికారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన: యస్ టీ యు



**ఎర్రగొండపాలెం మే 26 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం రాష్ట్రో పాధ్యాయ సంఘం ఎర్రగొండపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు మొదటిసారి రివ్యూ సమావేశానికి విచ్చేసిన మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు గారికి మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శుల కే. శామ్యూల్ డి. తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో దుశ్శాలువ మరియు పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా నిర్వహించే విధంగా విజ్ఞప్తి చేయడమైనది అలాగే మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు పూర్తి స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేయు విధంగా తగు చర్యలు గైకొన వలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమం నందు ఆత్మానంద ప్రభాకర్, ఆంజనేయులు, సతీష్ కుమార్, సుబ్బారావు, చక్రపాణి పార్థసారథి, యం.ఎల్. నారాయణ ,అబ్దుల్ కలాం, గుల్షాన్ బేగ్ ,ఎం .జె. ప్రసాద్, జీవి నరసయ్య తదితరులు పాల్గొనడం అయినది

# రెండుగా చీలిన అయ్యప్ప-మణికంఠ సేవా సమితీలు..?

మాట మాట పెరిగి ఘర్షణకు దిగినట్లు సమాచారం..

పోలీసుల వద్దకు చేరిన ఇరు వర్గాల పంచాయతీ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాల ధార స్వాములు, భక్తుల కోసం గత ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రతినెల రెండవ బుధవారం అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించగా, నాల్గవ బుధవారం మణికంఠ మాస పూజ సేవా సమితి సభ్యులు గత అయ్యప్ప సేవా సమితి సభ్యుల సమన్వయంతో కలిసి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చారు. నాలుగవ బుధవారం మణికంఠ సేవా సమితి సభ్యులు ఎప్పటిలాగే అయ్యప్ప స్వామికి పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధం చేసుకున్నారు. నూతనంగా ఏర్పాటైన అయ్యప్ప సేవా సమితి సభ్యులు అయ్యప్ప సేవ ఆయల మందిరంలో అయ్యప్ప స్వామికి పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించవద్దని అడ్డు చెప్పడంతో మణికంఠ సేవ సమితి సభ్యులు హనుమాన్ ఆలయం ప్రక్కన టెంటు వేసి అయ్యప్ప స్వామికి పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్, ఈవోల వద్ద అనుమతి తీసుకున్నారు. అక్కడ కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అనుమతి ఇవ్వవద్దని ఆలయ చైర్మన్, ఈవోలకు అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఇరు వర్గాల మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు దిగినట్లు తెలిసింది. దీంతో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి వారు మణికంఠ సేవా సమితి సభ్యులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నూతన అయ్యప్ప సేవా సమితి ఏర్పాటయ్యాక మితిమీరి ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. ఏది ఏమైనా రెండు సేవా సమితీల పంచాయితీ పోలీసుల వద్దకు చేరడం పట్ల అయ్యప్ప భక్తులు, ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి సంస్థగతంగా పటిష్టం చేయాలి









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 26 (అఖండ భూమి న్యూస్);** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి సంస్థగతంగా మరింత పటిష్టం చేయాలని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్‌లో ఘనంగా పీఏసీ సమావేశం -- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గానికి బాధ్యతల అప్పగించి ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు వచ్చే ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారాన్ని చేదు ఎక్కించుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమంపై ప్రజలలోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుండి గ్రామ, పట్టణ, నగరాలలో పార్టీని బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. ఎలాంటి గ్రూపు తగాదాలు లేకుండా సమన్వయంతో పాటు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, యూసుఫ్ అలీతో పాటు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించి, నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులకు ప్రమాణ స్వీకారం చేయించి అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. అలాగే వారికి నియామక పత్రాలను అందజేసి పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి సంస్థాగతంగా మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ వ్యక్తిగత భేదాభిప్రాయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు, అవకాశాలు లభించాయని, అవకాశం రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, రాబోయే రోజుల్లో వారికి కూడా తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ ఆస్తి అని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐరేనీ సందీప్, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ .గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసిలాల్ , పల్లె రమేష్ గౌడ్, రాజా గౌడ్, అంకం కృష్ణారావు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, పాత రాజు, సుతారి రమేష్, భీమ్ రెడ్డి, యాదవ్ రెడ్డి, అనంత రెడ్డి, తిరుమల్ గౌడ్, సి డి సి చైర్మన్ ఇర్షాద్, పండ్లరాజు, గంప ప్రసాద్, గోనె శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి తుగ్గలి ఎస్సై నవీన్.



**తుగ్గలి, మే 26 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తుగ్గలి ఎస్ఐ నరేష్ సూచించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తమ భద్రతను దృష్టిలో ఉంచుకుని హెల్మెట్‌ను ఉపయోగించాలని తెలిపారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాద సమయంలో తీవ్ర గాయాలు, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి రూ.10,000 వరకు జరిమానా విధించబడుతుందని, అవసరమైతే కోర్టు కేసులు కూడా నమోదు చేస్తామని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాచవరంలో ఈదురు గాలుల బీభత్సం కూలిన షెడ్డు



**మాచవరం మే 26 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలో సోమవారం రాత్రి వారి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది ఈ గాలుల బీభత్సానికి మాచవరంలోని పాటిబండ్ల కాశీ విశ్వనాథం, పూర్ణచంద్రరావు కు చెందిన పశువుల కొట్టం గాలికి రేకుల షెడ్డు ఎగిరిపోయింది. ఇటీవల రెండు లక్షల రూపాయలతో ఈ షెడ్డు నిర్మాణం చేపట్టారు భారీగా ఈదురు గాలుల దాటికి షెడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో తాను తీవ్రంగా నష్టపోయారని రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు

# మరో మూడు రోజులు పాటు తీవ్ర ఎండలు ,ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుంది. పిడిఓ కోటేశ్వరరావు



**మాచవరం మే 26 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో రానున్న మూడు రోజులు 47 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతల నమోదు అవుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే 24 గంటల్లో వర్షాలు కూడా కురుస్తాయని మాచవరం పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. వాట్సప్ గవర్నర్స్ ద్వారా తమకు సమాచారం అందిందని ముందుగానే ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు వర్షం పడే సమయంలో ఎవరు విద్యుత్ స్తంభాల వద్ద ఉండవద్దని అలాగే చెట్ల కింద కూడా ఉండరాదని సమయానికి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆయన సూచించారు ప్రజలు ఒకపక్క ఎండ వేడిమి కి,మరోపక్క ఈదురు గాలులకు విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# అసలే ఎండలు మోత... ఆపై కరెంటు కోత





**కాట్రేనికోన, మే 26 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలంలో గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీంతో వినియోగదారులు అసహనానికి గురవుతున్నారు. ప్రస్తుత వేసవి సీజన్లో 40 డిగ్రీలకు పైన దాటి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటలు దాటిన తర్వాత రోడ్లు బోసిపోతున్నాయి. ఎండకు భయపడి వ్యాపారస్తులు తమ వ్యాపార సంస్థలను మధ్యాహ్నం మూసి వేస్తున్నారు. ఇంటికే పరిమితం అవుతున్నారు. ఈ సమయంలో ఉపశమనం పొందుదాం అనుకునే లోపు విద్యుత్ కోతలు భయపెడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళలో వినియోగదారులు నరకయాతన చవిచూస్తున్నారు. గంట గంటకు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బందిగా మారిన వేదాంత లి వాహనాలు : గచ్చకాయల పోర గ్రామ సమీపంలో చమురు,సహజవాయువు వెలికితీతలో భాగంగా ప్రైవేట్ ఆయిల్ కంపెనీ కార్యకలాపాలు కొనసాగిస్తుంది. ఎందుకు అవసరమైన సామాగ్రి భారీ వాహనాల ద్వారా రవాణా జరుగుతుంది. ఈ వాహనాలు మండల కేంద్రమైన కాట్రేనికోన నుండి గచ్చకాయల పోర వైపు వెళ్తున్నాయి. ఈ సమయంలో వాహనాల వల్ల సర్వీసు వైర్లు తెగి పడుతున్నాయి. విద్యుత్తు తీగలు ఒకదానిని ఒకటి తగులుకొని ట్రిప్ అవుతుంది. సోమవారం రాత్రి గచ్చకాయలు పోరయువకులు ఈ వాహనాలను అడ్డుకున్నారు. సరఫరాకు సంబంధించి కంప్లైంట్ దొరకడం లేదు అంటూ సిబ్బంది కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 8 గంట లు నుండి వేట్లపాలెం, సత్తమ్మ చెట్టు, రాజానగరం, కాపులపాలెం, నాగపట్నం, మర్రి చెట్టు కాలనీ, గచ్చ కాయలపోర, చిర్ర యానం గ్రామాలు అంధకారం లో ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. ఆయిల్ కంపెనీ వాహనాలు ప్రయాణం చేసేటప్పుడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

# మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం మే 26 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మాజీ పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాజీ ఎంపీటీసీ యా రాశి వెంకట్రావును గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం గుంటూరు కావ్య హాస్పిటల్లో పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి వెంకట్రావుకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆపదలో ఉన్న టిడిపి నాయకులకు అండగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే యరపతినేని భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే వెంట పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

# కొత్త గణేషన్ పాడులో అగ్ని ప్రమాదం రేకుల ఇల్లు దగ్ధం




**మాచవరం మే 26 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్త గణేషన్ పాడు గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది గ్రామానికి చెందిన బేతంచర్ల నారాయణ కు చెందిన రేకుల ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో తగులబడింది. వెంటనే స్పందించిన గ్రామస్తులు పిడుగురాళ్ల ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పిడుగురాళ్ల అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు తో పాటు రమణారావు ఎస్కే తబ్రి మరియు దాసు, ధర్మానాయక్ సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ తో మంటలు ఆరిపారు. అగ్ని ప్రమాదంలో కాలిపైన రేకుల ఇల్లు సుమారు లక్ష రూపాయలకు పైగానే ఉంటుందన్నారు సమయానికి అగ్నిమాపక సిబ్బంది రావడంతో పెను ప్రమాదమే తప్పింది

అఖండ భూమి

బుధవారం 27-05-2026

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విఫలమైన జిల్లా విద్యాశాఖ అధికారులు




**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 26 (అఖండ భూమి న్యూస్):**

జిల్లావ్యాప్తంగా రేకుల షెడ్డులలో పాఠశాలల నిర్వహణ- విచ్చలవిడిగా ఫీజుల దోపిడీలు

డీఈఓ, ఎం.ఈఓ,ఈఓ ల చేతివాటం-పర్యవేక్షణ లోపం

ఏ పాఠశాల డబ్బులు ఇస్తే ఆ పాఠశాల యాజమాన్యానికి ఫీజుల దోపిడీకి బుక్స్ అమ్మకానికి,యూనిఫాం లు అమ్ముకోవడానికి ప్రైవేట్ పాఠశాలల దందాకు గ్రీన్ సిగ్నల్

అదే మన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (ఈఓ)జనార్దన్ రెడ్డి వైనం

ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడం శూన్యం- విద్యార్థి సంఘాల వినతి పత్రాలు డస్ట్ బిన్ లోకి

అదే మన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో జనార్దన్ రెడ్డి స్టైల్

నంద్యాల జిల్లా వ్యాప్తంగా రేకుల షెడ్డులలో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ ఎన్నో?

ఆటస్థలం, పార్కింగ్ స్థలం, శానిటేషన్ సర్టిఫికెట్స్, అర్హత కలిగిన అధ్యాపకులు లేనటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో?

జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నయా దందాకు జిల్లా విద్యాశాఖ అధికారులే సపోర్ట్ చేస్తున్నారా?

ప్రతి ఏటా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుండి డీఈఓ కు అందుతున్న ముడుపులెన్ని?

నంద్యాలలో ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల దోపిడీపై ముందస్తు అడ్మిషన్లపై ప్రైవేట్ పాఠశాలలు చేస్తున్నటువంటి దందాపై చర్యలు తీసుకోనటువంటి నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (ఈఓ)జనార్దన్ రెడ్డి పై విచారణ చేపట్టాలి

స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరిన

ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పి.ఎర్రిస్వామి

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అక్రమ ఫీజుల దోపిడీలు ముందస్తు అడ్మిషన్లు రోజురోజుకు చెలరేగిపోతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని అంతేకాకుండా నంద్యాల జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ ఇరుకిరుకు తరగతి గదులలో పాఠాలు బోధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని పాఠశాలల్లో శానిటేషన్ సర్టిఫికెట్ లేకుండా, ఆట స్థలం లేకుండా, పార్కింగ్ స్థలం లేకుండా, అర్హత కలిగినటువంటి అధ్యాపకులు లేకుండా పాఠశాలల నిర్వహిస్తున్నారు. మరి కొన్ని పాఠశాలలో స్కూలు యూనిఫామ్స్, టై, షూ,బెల్ట్ పుస్తకాలను కూడా స్కూల్లోనే కొనాలంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఫీజులకు దందాకు పాల్పడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ జనార్దన్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుండి వస్తున్నటువంటి ముడుపులు తీసుకొని అటువంటి పాఠశాలలపై కన్నెత్తి చూడకపోవడం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని వారన్నారు. కావున జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దందాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తూ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోనటువంటి డిఈఓ జనార్దన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ నాయకులు శంకర్, రమణ, వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే




**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు నంద్యాల మే 26(అఖండ భూమి న్యూస్):** జగన్ మోహన్ రెడ్డి వి ముమ్మాటికి అరాచక, గొడ్డలి రాజకీయాలే: జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆగ్రహం నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్రస్థాయిలో ఖండించారు . జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి గొడ్డలి పార్టీయేనని అన్నారు ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలను ఎండగట్టారు. “మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి ఏం చేశావ్ జగన్?” అని ఆయన ప్రశ్నించారు. వైకాపా పాలనలో ఎన్ని గ్రామాల్లో రాజకీయ హత్యలు జరిగాయో తమ వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, వాటిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని జగన్ కు బహిరంగ సవాల్ విసిరారు. జగన్ హయాంలో ఎంత మంది రౌడీ షీటర్లను పెంచి పోషించారో ప్రజలందరికీ తెలుసన్నారు. వైకాపా అరాచకాలను భరించలేకనే ప్రజలు గత ఎన్నికల్లో 151 స్థానాల నుండి 11 స్థానాలకు పరిమితం చేసి బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే ‘ప్రజా వేదిక’ను కూలుస్తానని బహిరంగంగా ప్రకటించడంలోనే జగన్ లోని క్రూరత్వం బయటపడిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. దేశంలో ప్రధానమంత్రికి కూడా లేని విధంగా ఇనుప కంచెల భద్రతను ఏర్పాటు చేసుకున్నారంటే, జగన్ ఎంతటి అభద్రతా భావంతో ఉన్నారో అర్థమవుతోందన్నారు. రాజా రెడ్డిలో ఉన్న క్రూర స్వభావాలన్నీ జగన్ కు వచ్చాయని, ఇప్పటికీ బెదిరించే ధోరణిలోనే మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగాన్ని తగ్గించడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం పరిశ్రమలను మరియు పెట్టుబడిదారులను బెదిరిస్తూ అడ్డుపడుతున్నారని ఆరోపించారు. 17 ఏళ్ల క్రితం రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని, గత ఐదేళ్ల మీ ప్రభుత్వంలో మీ సొంత కుటుంబంలో జరిగిన హత్యలపై ఎందుకు విచారణ జరిపించలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు. హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన జగన్ కు తమ పార్టీని విమర్శించే అర్హత లేదన్నారు. చివరకు పత్రికా ప్రతినిధులపై కూడా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ సొంత బాబాయిని చంపిన గొప్ప ఘనత జగన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రాంతానికి ఫ్యాక్షనిజం, అరాచకాలను పరిచయం చేసిన చరిత్ర జగన్ సొంత కుటుంబానిదన్నారు. జగన్ తీరు ఇలాగే ఉంటే రాబోయే ఎన్నికల్లో వైకాపాకు సింగిల్ డిజిట్ స్థానాలు కూడా రావని జోస్యం చెప్పారు. అలాగే, తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్లలో ‘మహానాడు’ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మరియు పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు టిడిపి ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# చీడిగుమ్మలకు నూతన పీహెచ్‌సీ భవనం మంజూరు!

-స్పీకర్ అయ్యన్న చొరవతో రూ. 1.93 కోట్ల నిధులు విడుదల

-భవన నిర్మాణ బాధ్యతలు ‘ఏపీఎంఎస్ఐడీసీ’కి అప్పగింతలి

**గొలుగొండ మే 26 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామానికి నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణం మంజూరైంది. ఇంతకాలం సొంత భవనం లేకపోవడంతో చీడిగుమ్మల ఆస్పత్రి సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తూ, అక్కడ నూతన భవనాన్ని నిర్మించేందుకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. స్పీకర్ అయ్యన్న నిరంతర కృషితో స్పందించిన ప్రభుత్వం... భవన నిర్మాణ పనుల కోసం రూ. 1.93 కోట్ల భారీ నిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**ఏపీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో పనులు:**

ఈ నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. త్వరలోనే అన్ని వసతులతో కూడిన శాశ్వత భవనం అందుబాటులోకి రానుంది.

**స్పీకర్ అయ్యన్నపాత్రుడికి కృతజ్ఞతలు:**

చీడిగుమ్మల పీహెచ్‌సీకి నూతన భవనం, నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు, గొలుగొండ మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి స్థానిక నేతలు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ‘సిపిఐ ఆగ్రహం

-కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనపై నేడు నర్సీపట్నంలో నిరసన ప్రదర్శనలి

-ప్రజలు, కార్మికులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రాధాకృష్ణ పిలుపు

**గొలుగొండ మే 26 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల వరకు మౌనంగా ఉండి, ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విచ్చలవిడిగా పెంచుతూ సామాన్య ప్రజలపై బిజెపి ప్రభుత్వం పెనుభారం మోపుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రాధాకృష్ణ తీవ్రంగా ధ్వజమెత్తారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యులపై నిరంకుశ పరిపాలన సాగిస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా బుధవారం నర్సీపట్నం టౌన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా జి. రాధాకృష్ణ మాట్లాడుతూ “నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా మోటార్ సైకిల్ దారులు, ఆటో, టాక్సీ నడుపుకునే సామాన్య కార్మికుల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాత్రికి రాత్రే ఇంధన ధరలను రూ. 109 నుండి రూ. 113, రూ. 118 కి పెంచేయడం... మోడీ ప్రభుత్వం సామాన్యులకు ఇస్తున్న ‘వన్ ప్లస్ వన్ ఆఫర్’ (1o1) లాంటిదా?” అని ఆయన ఎద్దేవా చేశారు. మరోవైపు



రోజురోజుకీ ఎండల తీవ్రత పెరిగి జనం ప్రాణాలు కోల్పోతుంటే... ఇంకోవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ‘మంచం కింద కుంపటిలా’ మండుతూ ప్రజల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రజలపై జాలి, దయ లేని ప్రధాని నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు నర్సీపట్నం టౌన్‌లో జరిగే ప్రజా ఉద్యమ నిరసన కార్యక్రమంలో పేద, మధ్యతరగతి ప్రజలు, ఆటో, టాక్సీ కార్మికులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జి. రాధాకృష్ణ పిలుపునిచ్చారు.




# గైరంపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ‘కిశోర్ వికాస్’

-యుక్తవయస్సు బాలికల్లో ఆరోగ్య అవగాహనే లక్ష్యం

-వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న పివో శ్రీగౌరీ

**గొలుగొండ మే 26 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీ పరిధిలోని గైరంపేట అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర్ వికాస్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాజెక్టు అధికారి శ్రీగౌరీ యుక్తవయస్కులైన బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వయస్సులో బాలికలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారానే శారీరక, మానసిక ఎదుగుదల సాధ్యమవుతుందని ఆమె వివరించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే ఇన్ఫెక్షన్లు మరియు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలరని బాలికలకు దిశానిర్దేశం చేశారు. ఈ అవగాహన సదస్సులో కిశోర బాలికలకు ఎదురయ్యే వివిధ ఆరోగ్య సమస్యలు, వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు టి.జ్యోతి, ఎం.సత్యవతి, అలాగే బీపీటీ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొని బాలికలకు పలు సూచనలు చేశారు. స్థానిక బాలికలు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమం, వారిలో ఆరోగ్యం మరియు పరిశుభ్రత పట్ల ఒక మంచి చైతన్యాన్ని నింపింది.



# రైలు ఢీకొని రెండు ఎద్దుల మృతి -- రైతుకు భారీ నష్టం



**తుగ్గలి, మే 26 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు నాగన్నకు చెందిన రెండు ఎద్దులు రైలు ఢీకొని మృతి చెందాయి. ఈ ఘటనతో రైతు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. స్థానికుల వివరాల ప్రకారం, మేత కోసం వెళ్లిన ఎద్దులు రైల్వే పట్టాలపైకి వెళ్లగా అదే సమయంలో వేగంగా వచ్చిన రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వ్యవసాయ పనులకు ఆధారంగా ఉన్న ఎద్దులు మృతి చెందడంతో నాగన్నకు సుమారు లక్ష రూపాయలకుపైగా ఆర్థిక నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఎద్దుల మృతిని చూసిన రైతు నాగన్న కన్నీటి పర్యంతమయ్యాడు. కుటుంబ పోషణకు, వ్యవసాయ పనులకు ఎంతో ఉపయోగపడే పశువులను కోల్పోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తనను ఆదుకుని తగిన నష్టపరిహారం అందించాలని కోరాడు. ఈ ఘటన తుగ్గలి గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 16 లక్షల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన.ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్






**పత్తికొండ మే 26 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ ప్రజలకు అండగా నిలు స్తూ,కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమా నికి కట్టుబడి పనిచేస్తోందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ తెలిపా రు.మంగళవారం స్థానిక పత్తికొండ టీడీ పీ కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన సుమారు రూ.16 లక్షల వి లువైన చెక్కులను మొత్తం19 మంది ల బ్ధిదారులకు ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కు మార్ చేతుల మీదుగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయ కత్వంలోని కూటమి ప్రభుత్వం పేద, బ డుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని ప్రధా న లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందన్నా రు.ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్న కుటుంబాలకు వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ పథకం అర్హులకు చేరేలా ప్రత్యే క శ్రద్ధ తీసుకుంటున్నామని,నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎ ల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎ మ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో టీ డీపీ పార్ట నాయకులు,ప్రజాప్రతినిధు లు,కార్యకర్తలు,లబ్ధిదారులు వారి కు టుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నా రు.

# జొన్నగిరిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

జిల్లా కలెక్టర్ హాజరు కానున్నట్లు తహసీల్దార్ రవి వెల్లడి.

**తుగ్గలి, మే 26 (అఖండ భూమి న్యూస్):** ప్రజల భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం నేడు జొన్నగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఎర్రగుడి, పగిడిరాయి గ్రామాలతో పాటు వాటి మజరా గ్రామాల ప్రజలు పాల్గొని తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా భూ వివాదాలు, పట్టాదారు పాసుబుక్కులు, రెవెన్యూ సంబంధిత సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, సంబంధిత అధికారులకు తక్షణ పరిష్కార చర్యలపై ఆదేశాలు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు తప్పనిసరిగా కార్యక్రమంలో పాల్గొని ప్రజల వినతులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను సంబంధిత ఆధారాలతో సమర్పించాలని తహసీల్దార్ రవి కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీ స్వామి అమ్మవార్ల హుండీల లెక్కింపు శ్రీశైల దేవస్థానానికి భారీగా ఆదాయం









**శ్రీశైలం మే 26 (అఖండ భూమి న్యూస్):** 26.05.2026 జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,28,37,281/-లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో 23.04.2026 నుండి 25.05.2026 వరకుసమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 96 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 780 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 321 యుఎస్ఏ డాలర్లు, 20 యు.ఏ.ఇ దిర్హమ్స్, 2సింగపూర్ డాలర్లు, 25 ఇంగ్లాండు పౌండ్స్ 14మలేషియా రింగిట్స్ , 35ఆస్ట్రేలియా డాలర్లు, 1కువైట్ దీనార్, 105కెనడా డాలర్లు, 200 ఓమన్ బైసాలు, 5 కత్తారు రియాల్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు కె. కాంతివర్ధిని కూడా పాల్గొన్నారు. అదేవిధంగా పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.

# బాబోయ్ బుల్లితెర



సమాజం మారుతున్న కొద్దీ విలువలు మారడం కాదు, మారుతున్న సమాజానికి అనుగుణంగా విలువలు శాశ్వతంగా ఉండేలా చూడాలి టీవీ ఛానళ్లు. ముఖ్యంగా మానవ ఔన్నత్యం కోసం ఆయా రంగాల్లోని నిష్ణాతులైన వారితో చర్చలు జరిపిస్తూ పరిపూర్ణ మానవ సమాజం కోసం పురాణ వ్మాయం నుంచి కానీ, ఆధునిక సాహిత్యం నుంచి కానీ సందేశాలను తీసుకొని వాటిని ప్రదర్శించాలి. అలా అని మన జీవితాలను శాసించే ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు కాలంతో ఎలాగూ మారుతాయి! అదే సమయంలో ఈ సమాజం మనగడకు, వికాసానికి మీడియా మాధ్యమాలు శాశ్వత విలువలను ఎప్పుడూ ఏదో ఒక రూపంలో అందిస్తూనే ఉండాలి. ధారావాహికల్లో (సీరియళ్లు).. హింస, పరపీడనం, డాబు- దర్పాల ప్రదర్శన, ఒకరి మీద మరొకరు కుట్రలు, కుయుక్తులు చేసుకోవడం, పన్నాగాలు పన్నడం, హత్యా ప్రయత్నాలు, చిన్న పిల్లల వయసుకు మించి డైలాగులు చెప్పించడం తప్ప ఇంకేమీ కనిపించడం లేదు. దీనివల్ల 'ఇలాగే ఉండాలేమో?' అని ప్రేక్షకులు అనుకరించే ప్రయత్నం చేస్తారు. ముందుముందు కూడా ఇదే పోకడలకు పోతే సమాజం విచ్ఛిన్నమవుతుంది. ఇంతకాలం పురాణాలతోనో, నాటకాల ద్వారానో, పాటల ద్వారానో, శతకాల ద్వారానో నీతినియమాలు, ధర్మ లక్షణాలు చెప్పించి, వాటిని శ్రోతలు, పాఠకుల మనసుల్లోకి ఎక్కించేవారు. అలా స్థిరంగా ఆచరించడం వల్లనే వ్యవస్థ పరంగానూ, సంస్కృతి పరంగానూ, వారసత్వ పరంగానూ వేల సంవత్సరాల నుంచి భారతదేశం కుటుంబ విలువలను నిలుపుకొంటూ వస్తున్నది. రానురాను నాటకాల ప్రదర్శనలు తగ్గిపోయాయి. ప్రేక్షకుల ఆదరణ లేకపోవడం, ప్రదర్శనల ద్వారా వారికి తగినంత ఆదాయం రాకపోవడం అందుకు ప్రధాన కారణాలు. శాస్త్రసాంకేతిక రంగాలు దూసుకురావడం, వేగం పెరగడం, ప్రజలు కూడా ఉరుకుల పరుగుల జీవితానికి అలవాటు పడటం మొదలైన కర్ణుడి చావుకు అనేక కారణాల వలెనేసంహితం=సాహిత్యం కాస్తా 'కు' హితం అవుతున్నది. ఈ నేపథ్యంలోనే సీరియళ్లు దూసుకువచ్చాయి. అయితే, వాటి పోకడ మరీ దారుణంగా తయారైంది. సీరియళ్లలో ఆడవాళ్ల దుర్మార్గాలు, దాష్టీకాల వల్ల సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. ప్రస్తు త కుటుంబాలపై వాటి ప్రభావం ఎంతో ఉన్నది.

'ఇవన్నీ తెలిసి మీరెందుకు సీరియల్ చూస్తున్నారు?' అని ఎవరైనా నన్ను ప్రశ్నించవచ్చు. అందులోని మంచి చెడులను చెప్పడానికి నేనూ సీరియళ్లు చూస్తాను. ఆదిశంకరుల వంటివారు కూడా ఉభయభారతితో వాదనలో శృంగారపరమైన చర్చ వచ్చినప్పుడు కాస్త గడువు కోరి రాజు శరీరంలో పరకాయ ప్రవేశం చేశారు. ఏదైనా విషయం గురించి మంచి, చెడు చెప్పాలంటే మనకు తొలుత తెలిసి ఉండాలి కదా! మహిళలకు క్రూర మనస్తత్వం ఉన్నట్టు సీరియళ్లలో చూపించడం వల్ల మహిళలకే నష్టం. ఒక సీరియల్‌లో చిన్న కోడలు గయ్యాళి వలె, మరొక సీరియల్‌లో పెద్ద కోడలు బ్రహ్మరాక్షసి వలె, మరోచోట చదువుకున్న కోడలు దుష్టురాలి వలె, ఇంకో సీరియల్‌లో చదువుకున్న అత్తగారు క్రూరురాలి వలె, ఇలా అన్ని సీరియళ్లలో మహిళా ప్రతినాయికల (విలన్) పాత్రలను సృష్టిస్తున్నారు. ఇక వారి చర్యలెలా ఉంటాయం టే.. ఇదివరకే వివాహమైన వ్యక్తికి మరో వివాహం చేయాలని ప్రయత్నించడం, సదరు వ్యక్తి ధర్మచారిణిని తరిమేయాలని పన్నాగాలు పన్నడం.. లాంటి సీన్లు ఎక్కువగా ఉంటాయి. ఏకపత్నీవ్రతుడిగా కీర్తిపొందిన రాముడు కుటుంబాలకు ఇచ్చిన విలువల భరిణ రామాయణం. దాన్ని తునా తునకలు చేయడమే సీరియళ్ల పన్నాగమా? లేక పంతమా? పురుషుల పాత్రలు మాత్రం సందేశాత్మకంగానే ఉంటాయి. పురుషుల పాత్రలను నోట్లో నాలుక లేని వారుగానో, లేక మరీ మంచితనాన్ని ప్రదర్శించేవారుగానో చిత్రీకరిస్తారు. కానీ, సీరియళ్లలో ఆడవారి మాటలెలా ఉంటాయంటే.. 'అది ఎట్లా చేస్తున్నదో చూడు', 'దాన్ని జుట్టు పట్టు లాగి కొట్టాలి' అనే డైలాగ్‌లు కనిపిస్తుంటాయి. విష ప్రయోగాలు చేయడం, లేదా కాలో, చెయ్యో విరగ్గొట్టి మంచంలో పడేసి, కాపురం చేయకుండా చూడాలని, నూనె డబ్బాలను మెట్ల మీద కుమ్మరించడం, లేదా ఫెన్సింగ్‌కు కరెంటు షాక్ వచ్చేలా అమర్చడం%ౌ% లాంటి సీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవే కాకుండా చేతబడులు, క్షుద్రపూజలు చేయించడం, మంత్రాలు-తంత్రాలు, మాయలు, మన్ను-మశానం అన్ని ప్రయత్నిస్తుంటారు. ఇలా మూఢనమ్మకాలను పెంచి వందల ఏండ్లు వెనుకకు ప్రేక్షకులను తీసుకుపోవడం మంచిదేనా? అసలవన్నీ చూపించవచ్చా? నాటక లక్షణాలు వారికి తెలియవా? దేన్ని చూపించాలనేది చానళ్లు పాటిస్తున్నాయా? నియమ నిబంధనల గురించి చానళ్లకు తెలియదా? దర్శక-నిర్మాతలకు తెలియదా?

హిందూ వ్యవస్థకు ఉన్న పవిత్రతను పోగొట్టి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసే సీరియళ్లను చూసినవారు ఏం కావాలి? ఎందుకంటే ఫ్యామిలీ టైమ్ అని కలిసి ఫ్యామిలీ రూంలో కూర్చొని టీవీ ఆన్ చేస్తే వచ్చే సీరియళ్లు ఇవే కదా? మరి అవి భార్యల సంతృప్తి కోసం కూర్చొని చూస్తారు. ఎలాంటి సంతృప్తి అంటే? పిల్లలు ఉద్యోగరీత్యా దూరప్రాంతాల్లో ఉంటే దంపతులు రోజూ బయటకు పోలేరు. కనుక టీవీల్లోనే సమయం గడుపుతారు. అలా ఉపయోగపడుతున్నాయి సీరియళ్లు. అలాంటప్పుడు సీరియల్ అవసరమే కదా? అని అంటారేమో? సీరియళ్లు ఆపేయాలని కాదు నేను చెప్పేది. అందులో నేరాలు- ఘోరాలు తగ్గించుకుంటే కాస్త మంచిదేమో? అని నా అభిప్రాయం. ఒకతను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. ఆ విషయం తల్లికి నచ్చదు. తన కొడుక్కి ఎలాగైనా రెండో పెళ్లి చేయాలని, ఆ ఇంట్లో కారణం లేకుండానే ఉండే తమ్ముడి కూతురిని తన కొడుకుకు కట్టబెట్టాలని, అందుకు కోడలిపై ఏదో ఒక నేరం మోపి ఇంట్లోంచి వెళ్లగొట్టాలని, తెగ ప్లాన్లు వేస్తూ ఉంటుంది ఓ అత్త. నిజ జీవితంలో ఎంత కోపమున్నా కూడా ఇలా తన కుటుంబసభ్యులను చావగొట్టాలని చూస్తారా? లేదా అంగవైకల్యం వచ్చేలా చేయాలనుకుంటారా? ఇలాంటి వాటిని లీనమై చూస్తున్నారు కొంతమంది ప్రేక్షకులు. ఇంకా రేపు ఏం జరుగుతుంది? ఆ పిల్ల చస్తుందా? లేక దాని కాలు విరుగుతుందా? అని ఆడవాళ్లను తిట్టుకుంటూ కొంతమంది మగవారూ చూస్తారు. ఉత్కంఠ రేపి వదిలేస్తారు. సీరియళ్లు వినోదాత్మకంగా ఉండి మనసుకు హాయి కలిగించి సేదతీర్చేలా ఉండాలి. సమాజాన్ని కదిలించేలా చైతన్యవంతమైన కథలతో సందేశాత్మకంగా ఉండాలి. ముఖ్యంగా, ఆడ విలన్లను తగ్గిస్తే మంచిదని నా అభిప్రాయం. ఒకవేళ దుష్ట స్త్రీల గురించి చెప్పాలనుకొంటే మన ఇతిహాసాల్లో, పురాణాల్లో దుష్ట పాత్రలు లేవా? వాటి వలె చిత్రీకరించి, ఏది చెప్పినా బుజ్జగించినట్టు చెప్పాలి. ఎందుకంటే ఈ సమాజంలో ఇది వరకే చాలామంది భార్యా బాధితులున్నారు. వారు మరో రకంగా హింసింపబడుతున్నారు. పెళ్లికాని 40 సంవత్సరాల బ్రహ్మచారులు, పెళ్లికాని ప్రసాదులున్నారంటే సర్దుకుపోయే మనస్తత్వం ఉన్న ఆడపిల్లలు కరువయ్యారనే కదా అర్థం! చాలామంది మహిళలు సీరియళ్లకు వ్యసనపరులైపోతున్నారు. వారు ఒక్క రోజు కూడా చూడకుండా ఉండరు. పూర్వకాలంలో విలువలు పట్టు తప్పిపోతున్న ప్రతీసారి ఎవరో ఒక మహాత్ముడు ఆధ్యాత్మిక గురువై తమ బోధనలతో మళ్లీ ఆ విలువలను నిలబెట్టే ప్రయత్నం చేసేవారు. అలా పూర్వం అనసూయ, అరుంధతి లాంటి మునిపత్నులు ఆడవారికి మంచి-చెడుల తారతమ్యం చెప్పి జ్ఞానులను చేసేవారు. వాటిని సీత, ద్రౌపది వంటివారు విని ఆచరించి చూపా రు. అలా ఈ మహిళామణుల స్థానంలో టీవీ చానళ్లు ఆకట్టుకునే సీరియళ్లతో మైత్రీ పూర్వక కథనాలను ప్రదర్శించి, ఆ విలువలను నిలబెట్టాలి. అలా సామాజిక జీవితంలో శాశ్వత విలువలకున్న ప్రాధాన్యాన్ని చెప్పాలనుకుంటే ఎవరినీ కించపరచకుండానే చెప్పవచ్చు. ఉదాహరణకు మందర లాంటి ఆయా పాత్రలకు సముచిత స్థానాన్ని ప్రాముఖ్యాన్ని లోగడ కూడా ఇచ్చేవాళ్లు. ఇప్పుడు కూడా అలా ఇస్తూ సీరియల్ తీయవచ్చు. అప్పుడే నిర్మాతలను అభ్యుదయ నిశ్రేయస్సులని అనవచ్చు.


జీవితంలో రోజు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం కనుక్కొనేందుకు మంచి మాటలు లేదా మంచి నడవడికతోనే ఎలా చెప్పాలని ఆలోచించాలి. ఎందుకంటే మానవుల పరస్పర బంధాలతో కలిసి చేసే పనులు, నేర్పరితనంతో చేసే పనులకు వీటి వల్ల గండిపడి శాంతిని కోల్పోతారు. మానవ ఐక్యత లోపించి, ఎన్నో కష్టాలకు దారితీస్తుంటాయి. ఇలాంటి వ్యాకులత కలిగించే సీరియళ్ల స్థానంలో పనులు చేసి అలసిపోయిన వారికి ప్రశాంతతను కలిగించే కథనాలను ప్రసారం చేయాలి. ఏ కావ్యం రాసినా, ఏ నవల రాసినా, సాహిత్య ప్రక్రియలో ఏది రాసినా మానవ కల్యాణమే లక్ష్యంగా సాగాలి. అంతే తప్ప ద్వేషాలు- పగ-ప్రతీకారాలతో సీరియళ్లు తీస్తే, రోజూ వాటిని పదే పదే చూపెడితే ఆ ప్రభావం కొద్ది కొద్దిగా మనిషిని మృదు స్వభావం కోల్పోయేలా చేస్తుంది. మొరటుగా మారుస్తుంది. నిజ జీవితంలోనూ సాటివారిని హింసించవచ్చని అనిపించవచ్చు. అప్పుడు ఆ సీరియల్ దుష్ప్రభావం చూపిందనే అనుకోవాల్సి ఉంటుంది. అందరూ అలాంటి అత్తాకోడళ్లే ఉన్నారనుకోవద్దు. అయినా సరదాగా చూసేవారూ ఉన్నారు. కాకపోతే దానికన్నా ప్రమా దం ఏమంటే సీరియళ్లు చూడటం అంటువ్యాధిగా మారడం. ఆ వేళకు బంధువు వచ్చినా పగవాడిగా అనిపిస్తాడు. లేదా తన పిల్లలో, భర్తనో క్రికెట్ చూడాలని రిమోట్ ఇవ్వమంటే వారి మీద వీరికి వచ్చే కోపం అంతా ఇంతా కాదు. ఇలాంటి వారి సంఖ్య ఎక్కువవుతున్నది. టీవీ చానళ్లు ఏదో కాలక్షేపం కోసం హింసా ప్రవృత్తి ఉన్న సీరియళ్లను తీస్తున్నాయిలే అని ఎవరికివారే ఉదాసీనంగా ఊరుకుంటే ఎలా? అటువంటి ఫార్ములాతో ఓ సీరియల్ విజయవంతమైందని అనుకోండి! మరో నిర్మాత అలాగే కుట్రలు నిండిన సీరియల్ తీసి దానికి రేటింగ్ పెరిగితే, మళ్లీ నేర ప్రవృత్తి ఉన్న మహిళలను కథా నాయికలుగా చేసి మరో సీరియల్ తీస్తారు. అలా కాకుండా మంచి కథనాలతో ప్రబోధాత్మకంగా, వినోదాత్మకంగా, టీవీ ముందు కొంత సమయం గడిపినా ఏదో ఒకటి నేర్చుకోవడమో, తెలుసుకునేలా సీరియళ్లు ఉండాలి. అప్పుడే మానసిక ఆందోళనలు కలగకుండా ప్రశాంతంగా ఉండవచ్చు

## కోల్‌కతాలో ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ గైడ్?లైన్స్.. వీటితో టూర్ సాఫీగా..











పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా చరిత్ర, కళ, సంస్కృతి అద్భుతమైన కలయిక. ఈ నగరం దాని మార్కెట్లు, వలసరాజ్యాల వాస్తుశిల్పం, విలాసవంతమైన పండుగలు, స్థిరమైన పర్యాటక రంగానికి ప్రసిద్ధి చెందింది. ఈ నగరంలో ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ చేయవచ్చు. యాత్రను ప్లాన్ చేయడంలో సహాయపడటానికి కొన్ని గైడ్ లైన్స్ మీ కోసం.. పర్యావరణ అనుకూల హోటళ్లను ఎంచుకోండి: ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ గడపడానికి సులభమైన అడుగు ఏమిటంటే, మీకు స్థిరమైన బస ఉండేలా చూసుకోవడం. శక్తి వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను తగ్గించడం, నీటిని సంరక్షించడం లక్ష్యంగా పెట్టుకున్న పర్యావరణ అనుకూల గెస్ట్‌హౌస్‌లు, హోటళ్ళు కోల్‌కతాలో పుష్కలంగా ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ, రీసైక్లింగ్ ప్రోగ్రామ్‌లతో ఉన్న వసతి కోసం చూడండి. కొన్ని హోటళ్ళు సేంద్రీయ భోజనాన్ని కూడా అందిస్తాయి. వాటి అలంకరణ, కార్యకలాపాల కోసం స్థానిక సంస్కృతిని ఉపయోగిస్తాయి. అటువంటి ప్రదేశాలలో బస చేయడం కార్బన్ పాదముద్రను తగ్గించడమే కాకుండా, స్థిరత్వంపై దృష్టి సారించే వ్యాపారాలకు కూడా సహాయపడుతుంది.

పర్యావరణ అనుకూల ప్రజా రవాణా ఎంపికలను పరిగణించండి: కోల్‌కతా పసుపు టాక్సీలు, ట్రామ్‌లు, బస్సులు, కోల్‌కతా మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలతో చాలా అభివృద్ధి చెందింది. మీరు నగరం గుండా ప్రయాణిస్తుంటే ట్రామ్ వ్యవస్థ ఒక గొప్ప మార్గం. ఇది ఆసియాలోని పురాతన ట్రామ్ వ్యవస్థలలో ఒకటి. పర్యాటకులుగా చూడటం కూడా సరదాగా ఉంటుంది. తక్కువ దూరాలకు కారు తీసుకోవడానికి బదులుగా నడవడానికి ట్రై చేయండి చేయండి. కోల్‌కతాలోని అనేక ప్రదేశాలు మైదాన్, విక్టోరియా మెమోరియల్ చుట్టూ ఉన్న అనేక మైదానాలు వంటి నడవడానికి అనుమతిస్తాయి.

పర్యావరణ అనుకూల స్థానిక విక్రేతల నుండి కొనుగోలు చేయండి: కోల్‌కతా చిన్న వ్యాపారాలతో నిండిన నగరం. ఇది చేతివృత్తులవారికి కేంద్రంగా ఉంది. భోజనాల కోసం బయటకు వెళ్ళేటప్పుడు, ముందుగా స్థానిక విక్రేతలు, ఉత్పత్తులను తనిఖీ చేయండి. పర్యావరణ అనుకూల వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి, సేంద్రీయ, స్థానికంగా లభించే కాలానుగుణ ఆహారాన్ని అందించే ప్రదేశాలలో తినడానికి ప్రయత్నించండి. కోల్‌కతాలోని అనేక రెస్టారెంట్లు వ్యర్థాలను తగ్గించడం, శాఖాహార ఆహారాన్ని అందించడం ద్వారా పర్యావరణ అనుకూల పద్ధతులను అనుసరిస్తున్నాయి. మీరు సావనీర్‌ల కోసం చూస్తున్నట్లయితే, దక్షిణాపన్, న్యూ మార్కెట్‌ను సందర్శించి, జనపనార, బంకమట్టి ఉపయోగించి చేతితో తయారు చేసిన వస్తువులు తీసుకోండి.

పార్కులు, ఉద్యానవనాలను సందర్శించండి: ఇతర మెట్రోపాలిటన్ నగరాల మాదిరిగానే, కోల్‌కతాలో అందమైన ఉద్యానవనాలు పార్కులు ఉన్నాయి. ఇక్కడ తాజా గాలిని ఆస్వాదించవచ్చు. కోల్‌కతాలో మీ దృష్టిని ఆకర్షించే రెండు పార్కులు న్యూ టౌన్‌లోని ఎకో పార్క్, మైదాన్. హౌరాలోని ఇండియన్ బొటానిక్ గార్డెన్ దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద, పురాతన బొటానికల్ గార్డెన్‌లలో ఒకటి. గ్రేట్ బన్యన్ ట్రీ వంటి లెక్కలేనన్ని వృక్ష జాతులను కలిగి ఉన్నందున ప్రక్రుతి ప్రేమికులను ఆకర్షిస్తాయి.

పర్యావరణ పర్యటనలు, స్థానిక అనుభవాలు: మీ ప్రయాణాన్ని విలువైనదిగా చేసుకోవడానికి, పర్యావరణ పర్యటనలు లేదా సంరక్షణ లక్ష్యంగా ఉన్న సాంస్కృతిక అనుభవాల గురించి ఆలోచించండి. మీరు కోల్‌కతా నుంచి కొన్ని గంటల దూరంలో ఉన్న సుందర్‌బన్స్‌ను సందర్శించవచ్చు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మడ అడవులు, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం. ఈ పర్యటనలు ఎక్కువగా ఈ ప్రాంతం ప్రత్యేకమైన జీవవైవిధ్యం, సంరక్షణ గురించి అవగాహన కల్పించడంపై కేంద్రీకృతమై ఉన్నాయి. దుర్గా పూజ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా మీరు జరుపుకోవచ్చు,

# మహానాడు విజయానికి వెల్దుర్తి సర్వం సిద్ధం..!

### తెలుగుదేశం శ్రేణులకు ఘన ఆహ్వానం



**కర్నూలు జిల్లా వెల్దుర్తి మే 27 (అఖండ భూమి)** : మండల కేంద్రం మరోసారి పసుపు జెండాలతో కళకళలాడనుంది. బుధవారం 27వ తారీఖున జరుగనున్న మహానాడు సమావేశం సందర్భంగా 9వ క్లస్టర్ పరిధిలోని భారీ కార్యక్రమాలను మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, మహానాడు పార్టీకి దిశానిర్దేశం చేసే మహత్తర వేదిక అని పేర్కొన్నారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జర్నలిస్టు మిత్రులందరికీ ప్రత్యేక ఆహ్వానం తెలుపుతూ.. కార్యక్రమానికి హాజరై మహానాడు విశేషాలను ప్రజలకు చేరవేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ బలాన్ని చాటాలని నాయకులు ఆకాంక్షించారు. మహానాడు వేడుకల నేపథ్యంలో వెల్దుర్తి పట్టణం పసుపు జెండాలతో ముస్తాబవుతుండగా, నాయకులు, కార్యకర్తల్లో ఇప్పటికే ఉత్సాహం నెలకొంది. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశముండటంతో ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి.

**"మహానాడు విజయమే లక్ష్యం...**

ప్రతి కార్యకర్త పాల్గొనాలి" అని నాయకులు పిలుపునిచ్చారు.

## బ్లాక్ వాటర్ అంటే ఏమిటి? ఈ నీటిని తాగడం వలన కలిగే ప్రయోజనాలు ఏమిటంటే..



సెలబ్రిటీల జీవితం గురించి తెలుసుకోవడానికి అభిమానులు చాలా ఉత్సాహాన్ని చూపిస్తారు. సెలబ్రేటీలు ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకూ తినే ఆహారం, తాగే నీరు వరకూ ప్రతి విషయాన్ని తెలుసుకునేందుకు ఆసక్తిని చూపిస్తారు. చాలా మంది సెలబ్రిటీలు బ్లాక్ నీటిని తాగుతూ కనిపిస్తారు. అయితే ఈ బ్లాక్ నీటికి, సాధారణ నీటికి మధ్య తేడా ఏమిటో మీకు తెలుసా? ఇది ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందంటే? క్రికెటర్లు అయినా, బాలీవుడ్ స్టార్లు అయినా, సెలబ్రిటీలు తమ స్టైల్, ఫిట్‌నెస్, ఆహారపు అలవాట్లకు సంబంధించిన వార్తలతో చర్చల్లోనే ఉంటారు. ఎందుకంటే అభిమానులు సెలబ్రిటీల గురించి ప్రతిదీ తెలుసుకోవాలనుకుంటున్నారు. విరాట్ కోహ్లీ నుంచి శ్రుతి హాసన్ , మలైకా అరోరా వరకు ప్రతి ఒక్కరూ బ్లాక్ వాటర్ తాగడం చూస్తారు. నీరు మన దినచర్యలో ఒక ముఖ్యమైన భాగం. తద్వారా తాగే నీటిలో ఎటువంటి మలినాలు ఉండవు. సహజంగా లభించే నీటిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. ప్రస్తుతం బ్లాక్ వాటర్ సెలబ్రిటీలలో బాగా ప్రాచుర్యం పొందింది. బ్లాక్ వాటర్ సాధారణ నీటి కంటే ఎందుకు భిన్నంగా ఉంటుంది? ఈ రోజు ఆ విషయాలను తెలుసుకుందాం.

సెలబ్రిటీలు బ్లాక్ వాటర్ తాగుతారు. దీని రుచి దాదాపు సాధారణ నీటి మాదిరిగానే ఉంటుంది. అయితే ఈ నీటి ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. ఈ నల్ల నీళ్ళను ప్రత్యేకంగా చూపించేందుకు ఈ నీటిలో పోషక విలువలు వంటి అనేక కారణాలు ఉన్నాయి. ఈ నీళ్ళు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్లాక్ వాటర్ ప్రత్యేకత ఏమిటో తెలుసుకుందాం. స్థాయి తేడా సెలబ్రిటీలు త్రాగే బ్లాక్ వాటర్ ఆల్కలీన్ వాటర్. సాధారణ నీటి 6 నుంచి 7 మధ్య ఉన్నప్పటికీ.. ఈ బ్లాక్ వాటర్ 7 కంటే ఎక్కువగా ఉంటుంది. అంటే 8 లేదా 9. ఇది శరీరంలోని ఆమ్లత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కనుక ఈ వాటర్ ఆమ్ల సమస్యను కలిగించదు. ఇది మీ చర్మానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఫిట్‌గా ఉండటానికి సహాయపడుతుంది. ఖనిజ లవణాలు ఎక్కువ కొన్ని ఖనిజాలు నీటిలో సహజంగా కనిపిస్తాయి. అయితే నీటిని ఫిల్టర్ చేసినప్పుడు.. కొన్నిసార్లు ఈ ఖనిజాలు నాశనమవుతాయి. బ్లాక్ వాటర్ లో అనేక ఖనిజాలను విడిగా కలుపుతారు. ఇవి శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బ్లాక్ వాటర్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటంటే ఆల్కలీన్ బ్లాక్ వాటర్ తాగడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. దీని %జూ౧% స్థాయి శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. సాధారణ నీటి కంటే బ్లాక్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఎక్కువ సహాయపడుతుంది. దీనితో పాటు బ్లాక్ వాటర్ వల్ల రక్తంలో చక్కెర నియంత్రణ, మెరుగైన నిద్ర, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వంటి కొన్ని ఇతర ప్రయోజనాలు కూడా పరిగణించబడతాయి. ఎముకలు బలంగా ఉంటాయి. ఇది తెలుసుకోవడం ముఖ్యం బ్లాక్ వాటర్ ఎంత ప్రయోజనకరంగా ఉంటుందనే విషయంపై చాలా పరిమితమైన శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. ఈ బ్లాక్ వాటర్ ఎటువంటి వ్యాధిని నయం చేయడంలో సహాయపడదు. ఆల్కలీన్, ఖనిజాల పరిమాణం కారణంగా ఈ నీటిని తాగడం ఆరోగ్యంగా ఉండటానికి ఒక ఎంపికగా మాత్రమే త్రాగవచ్చు. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, మీ ఆహారంలో బ్లాక్ వాటర్‌ను చేర్చుకునే ముందు, ఖచ్చితంగా వైద్యుడిని లేదా సర్టిఫైడ్ డైటీషియన్‌ను సంప్రదించండి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559